నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com



సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మేయర్

● నవతెలంగాణ-వరంగల్

హైదరాబాద్‌లోని ప్రజా భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి పాల్గొన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వేను నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి గుండు సుధారాణి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట డివిజన్‌లో.. రైతు భరోసా పథకం..

● రైతు భరోసా లబ్ధిదారులు:

నర్సంపేట: రైతు బంధు 16163.9 ఎకరాలు-12,488 మంది రైతులు- నాన్ అగ్రికల్చర్ కింద 60.7 ఎకరాలు, రైతు భరోసా 16103.16 ఎకరాలు, నల్లబెల్లి: 24,391 ఎకరాలు - 13,560 మంది రైతులు- నాన్ అగ్రికల్చర్, నెక్కొండ:24,555 ఎకరాలు-15,245 మంది రైతులు- నాన్ అగ్రికల్చర్ 280 ఎకరాలు, చెన్నారావుపేట:18681.22 ఎకరాలు-11,765 మంది రైతులు, నాన్ అగ్రికల్చర్ 14 ఎకరాలు, ఖానాపురం:6,788.31 ఎకరాలు-8,923 మంది రైతులు.

● ఎంపిక చేసిన గ్రామాలు

నర్సంపేట: మాధన్నపేట రెవెన్యూ గ్రామం: 1528.25 ఎకరాలు, 1088 మంది రైతులు, నల్లబెల్లి: రామతీర్థం: 499 ఎకరాలు, 312 ఎకరాలు, చెన్నారావుపేట: అమీనాబాద్ 1515 ఎకరాలు, 2478 మంది రైతులు, ఖానాపురం: రాగంపేట 322 ఎకరాలు, నెక్కొండ: బొల్లికొండ 684.02ఎకరాలు, 452 మంది రైతులు.

పీఏసీఎస్ చైర్మన్ మనోజ్ కుమార్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



పీఏసీఎస్ చైర్మన్ మనోజ్ కుమార్‌ను శనివారం పదవీ కాలం 6 నెలలు పొడిగించిన సందర్భంగా పర్వతగిరి మండలం కల్లెడలోని ఆయన కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ, కో -ఆప్షన్ షబ్బీర్ అలీ, అన్నారం మాజీ సర్పంచ్ జడల పద్మావతి, కృష్ణ, సీనియర్ నాయకులు బాష్మియా, జనగాం లక్ష్మణ్, ఆజాద్, వెంకన్న, సాయిబాబాలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

స్వయం పాలనతో విద్యార్థుల్లో స్వీయ క్రమశిక్షణ

నవతెలంగాణ-నెక్కొండ



పాఠశాలల్లో విద్యార్థులకు స్వయం పాలన నిర్వహించడంతో విద్యార్థుల్లో స్వీయ క్రమశిక్షణ అలవడుతుందని సేయింట్ థెరిస్సా పాఠశాల ప్రిన్సిపాల్ చల్లా యాకుబ్ రెడ్డి అన్నారు. స్వయం పాలనలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. డీఈవోగా నందు, ఎంఈఓగా నాగరాజు, ప్రిన్సిపాల్‌గా ప్రభాస్, వైస్ ప్రిన్సిపాల్‌గా అంజలి వ్యవహరించారు. విద్యార్థుల ఉపాధ్యాయులుగా బోధించి శిక్షణను పొందడంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ యాకూబ్‌రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ మమత, ఉపాధ్యాయులు రమేష్, లావణ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపురం



వ్యక్తి అదృశ్యమైన సంఘటనలో కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సీహెచ్.రఘుపతి శనివారం తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన గిరగాని శ్రీను (57) పుట్టుకతోనే మూగ, చెవిటివారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దనే ఉంటున్నట్లు తెలిపారు. కాగా శనివారం ఇంట్లో నుండి బయటకు వెళుతూ మళ్లీ వస్తానని భార్యతో సైగా రూపంలో తెలియజేస్తూ వెళ్ళిన వ్యక్తి ఎంతకు తిరిగి రాకపోవడంతో వ్యక్తి ఆచూకీ కోసం కుటుంబీకులు గాలింపు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. చుట్టుపక్కల వెతకడంతోపాటు బంధువులకు ఫోన్ చేసి అడిగినట్లు తెలిపారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో భార్య రాణి పోలీస్ స్టేషన్ ఆశ్రయించి ఫిర్యాదు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదును పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అతను ఇంట్లో నుండి బయటకు వెళుతున్న తరుణంలో నలుపు రంగు 3/4 నిక్కర్, బ్లాక్ షర్ట్‌పై తెలుపు రంగు గీతలు గల షర్ట్ దుస్తులు ధరించాడని, ఎత్తు 5.1 ఉంటుందని, వ్యక్తి తెలుపు రంగులో ఉంటాడని ఆనవాళ్లు తెలిపినట్లు పేర్కొన్నారు. వ్యక్తి ఆచూకీ తెలిసినవారు 8712685234,8712585025 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

రైలు దిగుతుండగా జారి పడి వ్యక్తికి గాయాలు..

అంబులెన్స్‌లో ఎంజీఎంకు తరలింపు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ రైల్వే స్టేషన్‌లో కృష్ణ ఎక్స్‌ప్రెస్ దిగుతుండగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన నెక్కొండలో జరిగింది. వరంగల్ రామన్నపేట ప్రాంతానికి చెందిన వోడాపెల్లి పవన్ కుమార్ నెక్కొండలో పని నిమిత్తం రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకుని సంఘటనా స్థలికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడి తీవ్ర రక్త స్రావంతో ఉండగా అతనిని స్ట్రెచర్ సాయంతో చికిత్స అందిస్తూ 108లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది ఉపేందర్, ఓదెలు తెలిపారు. గాయపడిన వ్యక్తి వద్ద సెల్ ఫోన్ బ్యాగ్ ఆసుపత్రిలో వారి బంధువులకు అందించినట్లు సిబ్బంది చెప్పారు.

కాశీవిశ్వేశ్వర ఆలయంలో.. శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం..

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయంలో శనివారం మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు డాక్టర్ గోనె జగదీశ్వర్, పెరుమాళ్ళ లక్ష్మణ్, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠంలు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో వడిచర్ల సదానందం, గుండేటి కృష్ణమూర్తి, శ్రీరాములు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్, మామిడి ఈశ్వరయ్య, బండారి భాస్కర్, మండల శ్రీరాములు, పాశికంటి రమేష్, ఓంకారేశ్వర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరమైన... టీచర్ ఎమ్మెల్సీ ప్రచారం



● పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
● గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పతాకస్థాయికి చేరింది. ఈనెల 27వ తేదీన పోలింగ్ జరుగనుండడంతో ఈ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ, యూటీఎఫ్ టీఎస్ అభ్యర్థిగా ఎ.నర్సిరెడ్డి మళ్లీ బరిలోకి దిగారు. సాదాసీదాగా తనదైన శైలిలో మండలిలో ప్రశ్నించే గొంతుకగా ఆయన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఇప్పటికీ ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. బిజెపి మాత్రం నేరుగా తన అభ్యర్థిని రంగంలోకి దించింది. గత ఎన్నికల్లోనూ బిజెపి అభ్యర్థిగా రంగంలోకి దిగి ఓడిపోయిన పులి సరోత్తంరెడ్డి మరోమారు పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు సైతం ప్రచారానికి రావడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎవరికివారే పతాకస్థాయిలో ప్రచారం నిర్వహించారు. మండలం, మండలానికి తిరుగుతూ మరీ ప్రచారం చేశారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలో వామపక్ష అభ్యుదయ భావాలకు పెట్టని కోటగా వున్నాయి. ఈక్రమంలో యూటీఎఫ్ టీఎస్ అభ్యర్థి ఎ.నర్సిరెడ్డి గెలుపు కోసం వామపక్షాలు, ప్రజా సంఘాలు, అభ్యుదయ భావాలు కలిగిన సంఘాలు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నాయి. దీంతో నర్సిరెడ్డి గెలుపుపై ధీమాగా వున్నారు. మండలిలో విద్యా రంగంపై,పాఠశాలలు,కాలేజీలు,యూనివర్సిటీలు, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై నర్సిరెడ్డి తీరు పట్ల ఆయా వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతుంది.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల వైఖరిపై సస్పెన్స్

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల వైఖరిపై సస్పెన్స్ కొనసాగుతుంది. మరో ఐదు రోజులు మాత్రమే పోలింగ్‌కు గడువుండగా, ఇప్పటికీ ఆపార్టీలు తమ వైఖరిని ప్రకటించకపోవడం సందేహాలకు తావిస్తుంది. కాంగ్రెస్ పార్టీ మద్దతు తనకుంటుందని హర్షవర్ధన్‌రెడ్డి భావిస్తున్నా నేటికీ ఆపార్టీ ఎలాంటి ప్రకటన చేయలేదు. బీఆర్ఎస్ మద్దతు తనకుంటుందని ఆ పార్టీ నేత సుందర్‌రాజ్ యాదవ్ భావిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నేత అయినప్పటికీ ఆయన మాత్రం స్వతంత్ర అభ్యర్థిగానే ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చివరి నిమిషంలో ఎవరికో ఒకరికి మద్దతు ప్రకటించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది.

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిజెపి

మండలికి సంబంధించి గత రెండు, మూడు ఎన్నికల నుండి బిజెపి ఈఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ఈసారి పులి సరోత్తంరెడ్డి గెలుపు కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సైతం వచ్చి ప్రచారం చేశారంటేనే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. భారీగా డబ్బులు సైతం వెచ్చించాలని ఆ పార్టీ భావిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. జాతీయస్థాయి నేతలు సైతం ఈనియోజకవర్గంలో ప్రచారం చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. పీఆర్‌టీ యూకు అగ్నిపరీక్ష ఈ ఎన్నికలో బరిలోకి దిగిన ముగ్గురు నేతలు పీఆర్‌టీయూ నేపథ్యం వున్న నేతలే కావడం గమనార్హం. ఇందులో ఒకరు బిజెపి నుండి పోటీ చేస్తున్న పులి సరోత్తంరెడ్డి కాగా, మరొకరు పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ వీరంతా పీఆర్‌టీయూలో పనిచేసిన వారే కావడం గమనార్హం. దీంతో పీఆర్‌టీయూ ఉపాధ్యాయుల ఓట్లు భారీగా చీలుతాయన్న అంచనాలున్నాయి. ఇదిలావుంటే పీఆర్‌టీయూ ఓట్లను బిజెపి అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి హైజాక్ చేసేలా క్షేత్రస్థాయిలో రంగం సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో పీఆర్‌టీయూ టీఎస్ నేతలు సైతం అప్రమత్తమైనట్లు ఉపాధ్యాయవర్గాల్లో చర్చ సాగుతుంది. ఇదిలావుంటే టీపీఆర్‌టీయూ నుండి హర్షవర్ధన్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. పీఆర్‌టీయూ నేపథ్యంతోనే ఇంత మంది నేతలు బరిలోకి దిగడం పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డికి ఇబ్బందికరంగా మారింది.

బీసీ ఓట్లలో చీలిక

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాజాగా బీసీ కార్డుతో పలువురు నేతలు ప్రచారం చేస్తున్నారు. బీసీ నేతలు ఒక్కొక్కరూ ఒక్కో వైఖరితో ప్రకటనలు చేస్తుండడంతో అయోమయంగా మారింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, విశ్రాంత ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు తలో వైఖరి తీసుకున్నట్లు కనిపిస్తుంది. బీసీ కార్డుతో ప్రచారం నిర్వహిస్తున్న వారిలో ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీఆర్ఎస్ నేత సుందర్‌రాజ్ యాదవ్ ఒకరైతే, మరోకరు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్. వరంగల్ బీసీ గర్జన సభలో వీరిద్దరికి ఓట్లు వేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రకటించారు. ఇంత వరకు బాగానే వున్నా బీసీ మేధావుల సంఘం నాయకులు, విశ్రాంత ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు మాత్రం పూల రవీందర్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దీంతో బీసీల ఓట్లు సైతం భారీగా చీలే ప్రమాదం ఏర్పడింది.

సమస్యల పరిష్కారానికై... గొంతెత్తిన అలుగుబెల్లి



● నర్సిరెడ్డి గెలుస్తేనే ఓటరు గెలిచినట్లు..
● విలేకరుల సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి

నవతెలంగాణ-నర్సంపేట

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుస్తేనే ఓటరు గెలిచినట్లు అని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. శనివారం పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలుసు కొని ఉపాధ్యాయులు, అధ్యాపకుల 12 సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపుకై ప్రచారం చేశారు. అనంతరం పట్టణంలోని మథర్స్ ల్యాండ్ హైస్కూల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో చావా రవి మాట్లాడారు. ఎమ్మెల్సీ గా నర్సిరెడ్డి ఆరేండ్ల పదవీ కాలంలో విద్యా రంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై గొంతెత్తి పోరాడినార న్నారు. టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయన్నారు. ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు రూ.9కోట్లను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం రూ.నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని చెప్పారు. రెండేండ్లుగా ఉపాధ్యాయుల సంప్లమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయాంబర్స్‌మెంట్, జీపీఎఫ్, జీఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదించినప్పటికీ ఇప్పటికీ పెండింగ్ అన్నారు. రిటైరైన ఉద్యోగుల గ్రాట్యూటీ, కమ్యూటేషన్ తదితర రిటైర్మెంట్ బెనిఫిట్ల సంవత్సర కాలంగా విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవో, డైట్ బీఈడీ కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలన్నారు. 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిగతా అభ్యర్థులు రాజకీయ పార్టీల కండువా కప్పుకొని ఉపాధ్యాయులను ఫణంగా పెట్టే ప్రమాదం ఉందన్నారు. నర్సిరెడ్డి నిత్యం నియోజక వర్గంలో పర్యటించి ఉపాధ్యాయుల పక్షాన పోరాడినాడన్నారు. ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి వేతనం నుంచి తన ప్రయాణ ఖర్చులు పోనూ మిగతా రూ.2.50లక్షలు సం ఘానికి విరాళం ఇచ్చిన నిజాయితీపరుడన్నారు. ఓసంఘ అధ్యక్షుడిగా ఉండి నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వ్యక్తి రేపు గెలిస్తే ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ అభ్యర్థిగా నేరుగా బరిలో ఉన్న మరో వ్యక్తి సమస్యలపై మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. ఎన్ని నిర్బంధాలు విధించినా అనేక కేసులు ఎదుర్కొంటూ యూటీఎఫ్ ఉపాధ్యాకుల పక్షాన నిలబడిందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలకు మద్దతు ఇచ్చే నర్సిరెడ్డిని ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి ఉపాధ్యాయ ఓటర్లు గెలవాలని కోరారు. ఈసమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుజన్ ప్రసాద్, గుండు కరుణాకర్, కె.రమేష్, ఎస్‌ఏ రావుఫ్, రాజిరెడ్డి, రాంబాబు, శ్రీకాంత్, మహేష్, రాజయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం..

నవతెలంగాణ-వరంగల్



వరంగల్, ఖిలావరంగల్ మండలాల్లోని 45 ప్రభుత్వ పాఠశాలల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు వినూత్నంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీన స్ఫూర్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి శనివారం ఒక మండలంలో ఈకార్యక్రమాన్ని చేపట్టి దశలవారిగా జిల్లాలోని 11 మండలాల్లో పూర్తి చేస్తున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ వసతి గృహాల్లో పూర్తి స్థాయిలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఫిబ్రవరి 15వ తేదీన రాయపర్తి మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో 6 నుండి 12 వరకు చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా ఈకార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం వరంగల్ పట్టణంలోని నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొనగా, వరంగల్, ఖిలా వరంగల్ మండలాలలోని 45 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాలలో జిల్లా అధికారుల సమక్షంలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. యునెస్కో, యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ బాలబాలికల జీవన నైపుణ్యాలను, అభివృద్ధికి రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈస్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకునేందుకు వినూ త్నంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీన ఈకార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి శనివారం ఒక మండలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి దశలవారీగా జిల్లాలోని 11 మండలాల్లో పూర్తి చేయనున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ వసతి గృహాల్లో స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఫిబ్రవరి 15వ తేదీన రాయపర్తి మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో 6 నుండి 12 వరకు చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. శనివారం వరంగల్, ఖిలా వరంగల్ మండలాలలోని 45 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాలలో పూర్తి కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లలకు ఎదురయ్యే సమ స్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు, ఒత్తిడిలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి ఈకార్య క్రమం తోడ్పడుతుంది. యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్‌వక్ష, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసు కొనుటకు రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికారులు, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, 45 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో.. చిన్నారి రచన భవిష్యత్తు..

● తల్లిదండ్రుల మృతితో అనాధైన చిన్నారి
● ఆడుకునే వయసులో అరణ్య రోదన..
● బాసటగా నిలిచిన మేనమామ
● అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే
● దాతల కోసం.. ఎదురుచూపు

నవతెలంగాణ-రాయపర్తి





తండ్రి అనురాగ ఆప్యాయత.. తల్లి లాలన పాలనలో చిరునవ్వులు చిందించే చిన్నారి విధి చిదిమేసిన చెరలో ఒంటరై పోయింది. బంగారు భవిష్యత్తు కోసం బడిలో అక్షరాలు నేర్చుకోవలసిన చిన్నారి జీవితం ముక్కుపచ్చలారకముందే అంధకారమైపోయింది. వివరాల్లోకి వెళితే.. రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రేణుక-రాజు దంపతులకు రచన అనే చిన్నారి కలదు. రాజు టెంట్‌హౌజ్‌లో దినసరి కూలీగా పనిచేస్తూ బతుకు బండిని లాగించేవాడు. రాజు, రేణుక దినసరి కూలీలుగా పని చేస్తూ కుమార్తె రచనను పోషించుకునేవారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మద్యానికి బానిసైన రాజు మూడేళ్ల క్రితం మృత్యువాత పడగా రేణుక కూలీ పనులు చేసుకుంటూ కుమార్తెను సాదుకుంటుంది. ఇదే క్రమంలో రేణుకకు క్షయ వ్యాధి(టీబీ) సోకగా వైద్యం చేయించుకొనే స్థోమత లేక నాలుగు రోజుల క్రితం ఆరోగ్యం విషమించి అకాల మరణం చెందింది. మొదటగా తండ్రి, ఆ తర్వాత అనారోగ్యంతో తల్లి కూడా మృతి చెందడంతో చిన్నారి రచన భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోయింది. మేన మామ అయిన గారె దర్గయ్య బాసటగా నిలిచాడు కానీ అతని ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే కావడం బాధాకరం. రచనకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు పెద్దమనస్సులతో దాతలు ముందుకు రావాలని కోరుతున్నారు. దాతలు తమ ఆర్థిక సాయాన్ని 8885666503 - 9502272627 మొబైల్‌నెంబర్లకు పే, గూగుల్ పే రూపంలో అందజేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉమ్మడి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదోవ తరగతిలో ఉమ్మడి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు సకాలంలో హాజరవ్వాలని నెక్కొండ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మమత ఒక ప్రకటనలో కోరారు. నేడు(ఆదివారం) ఉదయం 10 గంటలకు పరీక్షకు హాజరవ్వలన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు కుమారస్వామికి మాతృ వియోగం

● పలువురు నాయకులు నివాళి

నవతెలంగాణ-నర్సంపేట

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు సభ్యులు కొరబోయిన కుమారస్వామి తల్లి కొరబోయిన లచ్చమ్మ మృతి చెందారు. నర్సంపేట మండలం స్వగ్రామం రామవరంలో ఈనెల 21న రాత్రి లచ్చమ్మ మరణించారు. శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, ఆరూరి కుమార్, ఎండీ.బషీర్, వలదాసు దుర్గయ్య, యార ప్రశాంత్, చుక్క ప్రశాంత్, తదితర రాజకీయ పార్టీలు, సంఘాల నాయులు తదితరులు లచ్చమ్మ భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఎస్సై బి.ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ సూచించారు. మండల కేంద్రం లోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ పి.అపర్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతాయో అవగాహన కల్పించారు. అవగాహన కల్పించినందుకు గాను ప్రిన్సిపాల్ అపర్ణ పోలీసు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఎస్సై కళ్యాణ్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీదూడల మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీదూడల మల్లి కార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీదూ డల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి చౌటపల్లి వాస్తవ్యులు మట్టపల్లి కిషన్‌రావు-పద్మ కొడుకులు కోడళ్ళు సంతోష్‌కుమార్-స్వాతి, సందీప్ కుమార్-లక్ష్మిలు శనివారం ఆలయ పునర్నిర్మాణానికి రూ.10,116లు విరాళంగా అందజేశారు. అలాగే మండలంలోని గోపనపల్లికి చెందిన అల్లాడి నర్సయ్య-సుగుణ దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ.10,116లు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

కేయూలో పచ్చదనం, పరిశుభ్రతే లక్ష్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ 'పచ్చదనం, పరిశుభ్రత- శ్రమధాన్ కార్యక్ర మం' పరిశుభ్రతను కాపాడటమే కాకుండా విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని సోషియాలజీ సోషల్‌వర్క్ డిపార్ట్ మెంట్ హెచ్‌ఓడి ప్రొఫెసర్ స్వర్ణలత అన్నారు. యూనివర్సిటీని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా వారాంతంలో ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తామని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఐలయ్య,ప్రసన్న, వాసు వీరామల్ల రంజిత్ రెడ్డి, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ విద్యార్థులు అఖిల, జాగృతి, సుష్మితసేన, వైష్ణవి, ఉదయ్, గోపి, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్‌పై ఘోరరోడ్డు ప్రమాదం

- ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా




కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం అర్ధరాత్రి ఓఆర్ఆర్ పై ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడిక క్కడే మృతి చెందారని కేయు సీఐ రవికుమార్ వెల్లడించారు. వివరాల్లోకి వెళితే నేషనల్ హైవే రెడ్డిపురం దగ్గరలో ప్రమాదం జరిగింది. పెద్దపల్లి జిల్లా రామగిరికి చెందిన గడ్డం చైతన్య(24),వరంగల్ కరీమాబాద్‌కు చెందిన ఎర్రఅఖిల్ (28) అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై ఆరెపల్లి వైపునుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న క్రమంలో వారి వెనక వైపు నుండి వేగంగా వచ్చిన కారు బలంగా ఢీకొట్టగా గడ్డం చైతన్య, ఎర్ర అఖిల్ లు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు.మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన కొదురుపాక సమ్మయ్య గుండె పోటుతో ఇటీవల మృతి చెందారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించి బియ్యాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్ చిటుకూరి అనిల్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-దామెర



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి ఆధ్వర్యంలో శనివా రం మండలంలోని లాదెళ్ల గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య శిబిరంలో బీపీ, షుగర్, రక్తపరీక్షలు నిర్వహించి 58 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్లు డాక్టర్ కిషన్‌రావు, డాక్టర్ మహమ్మద్ తయారు మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్, గంగాధర్, సతీష్, శ్రీకాంత్, రమేష్, పోషాలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ కాళీ ప్రసాద్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-దామెర



దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల నాయకులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శివాలయంలో అర్చన నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మాదారపు రతన్‌కుమార్, జిల్లాకౌన్సిల్ సభ్యులు పిఎసిఎస్ డైరెక్టర్ పావుడాల మధుకర్, వేల్పుల సుధాకర్, పిట్టల రమేష్, నాగులసదయ్య, కనుకుంట్ల క్రాంతి, గండు పరుశురాం, సురచందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నాగూర్ల పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని చౌళ్లపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ మోరే రామారావు కుటుంబ సభ్యులను శనివారం ఆరె కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర రైతురుణ విమోచన కమి షన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. రామారావు మృతికి గలకారణాలను అడిగి తెలుసుకున్నారు. రామారావు కుటుంబానికి ఆరే సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నాగుర్ల వెంట రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మోర్తల చందర్ రావు, ఆరెకుల సంఘ రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, జిల్లా నాయకులు సిరిసే చందర్‌రావు, మండల అధ్యక్షులు గువ్వాటి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి లకిడే హరీష్, మాజీ ఎంపీటీసీ అధార్సాని చందర్‌రావు, మాజీ సర్పంచ్ మోరే సాంబశివరావు , టీఆరెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోరే మహేందర్, ఆరేంపి డాక్టర్ సోమేశ్వర్‌రావు, అల్లాపురం మధుసూదనరావు, మోరే రాజేశ్వరావు, అరవింద్, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

- ఎంఈవో లకావత్ రాజేష్ కుమార్

నవతెలంగాణ-దామెర



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వం 10వ తరగతి చదువుతున్న ఒక్కొక్క పిల్లవాడి కోసం స్నాక్స్ అందించడానికి రూ.15లు చొప్పున రోజుకు రూ.38లు అందజేస్తున్నామని దానిద్వారా విద్యార్థులకు ఉదయం ప్రత్యేక తరగతులప్పుడు రాగి జావ, ఒక అరటిపండు, అలాగే సాయంత్రం ప్రత్యేకత తరగతిలో శనగలు, పల్లీలు, అరటిపండ్లు, గుడ్లు రోజుకో రకమైనస్నాక్స్ విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. ప్రత్యేక తరగతులప్పుడు విద్యార్థుల హాజరుశాతం కూడా చాలా ఎక్కువగా నమోదు అవుతుందని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

హయగ్రీవాచారి గ్రౌండ్‌లో ఆధ్యాత్మిక సంబరాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఈనెల26న మహాశివరాత్రి సందర్భంగా జిల్లా కేంద్రంలో హయగ్రీవచారి గ్రౌండ్‌లో ఇండోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని జర్నలిస్టు పల్లె రాములు పిలుపుని చ్చారు. ఈనెల 26న సాయంత్రం 5:30 గంటలకు సహస్ర లింగార్చనతో కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు.

అంబరాన్నంటిన షైన్ సత్రంగి ఉత్సవాలు

నవతెలంగాణ-నయీంనగర్



హనుమకొండలో గల షైన్ హైస్కూల్లోని విద్యార్థు లు 'సత్రంగి ఉత్సవ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జువర్ మ్యూజిక్, కల్చరల్,ట్రెడిషన్, కో-ఆర్డినేషన్, డెడికేషన్, ఫర్ఫెక్షన్ అంశాలను తమ నృత్యాలలో చూపారు. అంతేకాక మెసేజ్ ఓరియంటెడ్ పర్ఫామెన్స్‌తో ఆకర్శించారు. దీనికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న షైన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ ముగుల కుమార్‌యాదవ్ పిల్లలను కొనియాడుతూ పిల్లల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ ముఖ్యమని, దానికోసం వారికి ఏ సహకారానికైనా వెనుకాడమని అన్నారు. ఈ కార్యక్రమంలో షైన్ స్కూల్ కరెస్పాండెంట్ మూగల రమా యాదవ్ , ప్రిన్సిపల్ సబిత , ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దేవాదుల నీరురాక ఎండుతున్న వరి పంటలు

- పొట్టదశలో ఉన్న పంటచేలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఆందోళనలో అన్నదాతలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎన్ని ప్రభుత్వాలు, పాలకులు మారినా రైతన్నకు భరోసా లేదు. అహర్నిశలు కష్టపడి పండించిన పంటలకు సరియైన మద్దతు ధరలేక, పంటల దిగుబడులు రాక రైతన్న నిరాశలో కూరుకుపోతున్నారు. ప్రతీ సంవత్సరం ధర్మసాగర్ మండలం దేవాదుల రిజర్వాయర్ నుండి దేవనూర్ సోమదేవరపల్లి, దామెర, చింతలపల్లి, ఇందిరానగ ర్, గోపాల్‌పూర్, పెంచిక లపేట, హుజురాబాద్ మండలం దమ్మన్నపేట వ రకు నీరు అందుతుంది. ఖరీఫ్ సీజన్‌లోనే దేవాదుల నీరు వదిలి అన్ని గ్రామాల చెరువులు నింపడంతో రైతన్నలు వరితోపాటు ఆరు తడి పంటలు పంటలు పండిస్తారు. ఎల్కతుర్తి మండలంలో 19 గ్రామాలు 5 అనుబంధ గ్రామాలు ఉన్నా యి. ఇందులో ఎస్సారెస్పీ కెనాల్ కింద 9 గ్రామాలు వరి పంట వేసుకుంటారు. పైభాగంలో ఉన్న గ్రామాలు బోర్లు, బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. వ్యవసాయ సాగు యోగ్యంగా 21258 ఎకరాల భూమి ఉండగా 12622 మంది రైతులుఉన్నారు. వీరిలో కౌలు రైతులు 1378 ఉన్నారు.15476 ఎకరాల్లో వరి పంట, 3696 ఎకరాల్లో పత్తి, 280 ఎకరాల్లో మొక్కజొన్న, 496 ఎకరాల్లో మామిడి, 183 ఆయిల్ ఫామ్, 120 ఎకరాల్లో కూరగాయల పంటలు పండిస్తున్నారు. రైతు కుటుంబం ఒకపంటకు 180రోజులపాటు కష్టపడితే వచ్చేది అంతంతమాత్రమే.పెట్టుబడిపోగా రైతుకు కూలీ కూడా గిట్టుబాటు కావడంలేదు. కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. ఎకరాకు రూ.15 వేల నుండి రూ.25 వేల వరకు భూమి యజమానికి కౌలు చెల్లించి పంట పండించాలి. ఎకరాకు రూ.35 వేల నుండిరూ.45వేల వరకు పెట్టుబడి అవుతుంది. ఒక ఎకరాకు ఎంత కష్టపడి పంట పండించినా మిగిలేది అంతంత మాత్రమే. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు పొట్టదశకు వచ్చాయి. ఇపుడు నీరు అందక పోతే, వరి,మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతారు. సంబంధిత అధికారులు స్పందించి దేవాదుల నీటిని విడుదల చేస్తే మార్చి, ఏప్రిల్ చివరి నాటికి వేసిన పంటలు చేతికంది ఎంతో మంది రైతన్న లు లబ్ధి పొందుతారు. లేనట్లయితే పెట్టిన పెట్టుబడి, ఇచ్చిన కవులు మొత్తం నష్టపోయే ప్రమాదం ఉంది.

కేయూ విద్యార్థుల పరిశోధనలకు రెండు పేటెంట్లు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పర్యవేక్షణలో పూర్తి చేసిన ఇద్దరు పీహెచ్‌డి పరిశోధకుల పరి శోధనలకు భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం నుండిపేటెంట్ మంజూరైంది. డాక్టర్ లూనావత్ వెంకన్న పరిశోధనకు పేటెంట్ ఇస్తారి మార్గదర్శకత్వంలో డాక్టర్ లూనావత్ వెంకన్న పీహెచ్‌డి పూర్తి చేయగా, అనంతరం ఆయన అదే మార్గదర్శకత్వంలో పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ కూడా పూర్తి చేశారు. ఔషధ మొక్కల నుండి తయారు చేసిన రసాయనాల బయోలాజికల్ యాక్టివిటీపై వెంకన్న చేసిన పరిశోధనకు సంబంధించి 2023 ఏప్రిల్‌లో భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి దరఖాస్తు పంపినట్లు ఇస్తారి తెలిపారు. తాజా సమాచారం ప్రకారం ఈ నెల 20న ఈ పరిశోధనకు పేటెంట్ మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఇస్తారి పర్యవేక్షణలో ప్రస్తుతం పీహెచ్‌డి చేస్తున్న బూర్గుల కవిత చేసిన పరిశోధనకు కూడా పేటెంట్ లభించింది. కెలొట్రోపిస్ ప్రోసీరా (శ్వేతార్క) మొక్కవెళ్ల నుండి పొందిన రసాయనాన్ని మార్పుచేసి దానిబ యోలాజికల్ యాక్టి విటీని పెంచే అంశంపై ఈ పరిశోధన కొనసాగింది. 2024లో దీనికి సంబంధించిన పూర్తి సమాచారం భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి సమర్పించగా, ఈ నెల 21న ఈ పరిశోధనకు కూడా పేటెంట్ మంజూరైనట్లు ఇస్తారి తెలిపారు.పేటెంట్ గ్రహీతలకు అభినందనలు

ఈ రెండు పరిశోధనలకు పేటెంట్ మంజూరవడంతో, ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి, లూనావత్ వెంకన్న, బూర్గుల కవితలుకు సంబంధించిన



పేటెంట్ సర్టిఫికెట్లను కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రతాప్ రెడ్డి అందజేశా రు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ రామచంద్రం, యూజీసీ కోఆర్డినేటర్ మల్లికార్జున్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్, సుంకరి జ్యోతి తదితరులు పాల్గొని పరిశోధకులకు అభినందనలు తెలియజేశారు.

దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



నవతెలంగాణ-దామెర

ప్రపంచ దేశాలు మెచ్చిన మన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చెర నుండి రక్షించుకోవాలని,దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలను అరికట్టాలని దళితులు గిజనులు అది వాసుల హక్కుల కోసం పటిష్ఠంగా తీసుకువచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపి నిందితులపై కఠిన శిక్షలు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ మండల స్థాయి కార్యకర్తల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అథిదిగా విచ్చేసిన చుంచు రాజేందర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన హక్కులు, అవకాశాలను బిక్షగా కాకుండా హక్కుగా ప్రభుత్వాలు, అధికారులు అమలు చేసే విధంగా డిబిఎఫ్ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలన్నారు. దళితులు మంచి దుస్తులు తోడుక్కున్న, తినేతిండి మీదా ఆంక్షలుపెడుతూ అంబేద్కర్ రింగ్‌టోన్ పెట్టుకున్న, వివాహం చేసుకోని గుర్రపు బండిపై ఉరేగినా దాడులు చేస్తున్నారని దళిత విద్యార్థులు బుల్లెట్ బండి నడిపిన చేతులు నరుకుతున్న సమాజంలో ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలని,పాలు తాగే పసి పాపనుండి పండు ముసలి వరకు వదలకుండా హత్యాచారాలు జరుగుతున్న చోద్యంచూస్తున్న యాత్రాంగాన్ని చూస్తే చాల దారుణమన్నారు. విద్యకు బడ్జెట్‌లో 15శాతం నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గృహజ్యోతిలో 200 యూనిట్లలో భాగంగా దళితులకు జీరో బిల్లు గ్రామాల్లో రాని కుటుంబాలు చాల వరకు ఉన్నాయన్నారు. బిల్లులుకట్టాలని విద్యుత్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే ఆన్ లైన్ ఆప్షన్‌లో డాట ఎంట్రి చేసి జీరోబిల్లు వచ్చేలో అధికారులు చోరవచూపాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి కూలీలందరికి పనులను కల్పించాలన్నారు. దళితుల భూములను అప్పనంగా కాజేస్తున్న భూ భకాసురులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కర్ణాకర్,జిల్లా కార్యదర్శి మేకల అనిత, అంబేద్కర్‌వాది, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండు విజేందర్, డిబిఎఫ్ నాయకులు బౌతు రాధ, అనిత, మానస, విజయ, సారయ్య, సాంబయ్య, కట్టయ్య అనిల్, బిక్షపతి, కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

డీబీఎఫ్ దామెర మండల కమీటీ ఎన్నిక ....

మండల స్థాయి కార్యకర్తల సదస్సులో నూతనంగా మండల కమీటీ ని ఎన్నుకున్నట్లు డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తెలిపారు.మండల అధ్యక్షులు భాగాధి కుమారస్వామి (ముస్త్యాలపల్లి), ప్రధాన కార్యదర్శి గోవిందు అనిత (పులుకుర్తి), ఉపాధ్యక్షులు గరిగే గౌతమ్, చిలువేరు అనిల్, కార్యదర్శులు జన్ను కుమారస్వామి(ఊరుగొండ), జి.విజయలు, కమీటీ సభ్యులు శాతరాసి బిక్షపతి, మానస,పుష్పలత, బి.రవి తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మెడికవర్‌లో మహిళలు, పిల్లలకు తక్కువ ఖర్చుతో వైద్యసేవలు

నవతెలంగాణ-నక్కలగుట్ట

హనుమకొండ జిల్లా హంటర్ రోడ్ మెడికవర్ హాస్పిటల్‌లో మాతదేవోభవ డెలివరీ ప్యాకేజీనికన్సల్టెంట్ ఆబ్‌స్టెట్రిసియన్, గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక రాజ్ సైని ఆవిష్కరించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ గర్భం దాల్చి బిడ్డకు జన్మనివ్వడం అనేది ప్రతి మహిళకు ఓ పునర్‌జన్మ లాంటిదని, మారుతున్న జీవనశైలి, లేటు వయస్సు వివాహాల వల్ల మొదటిసారి గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్న వారు 30 ఏళ్ల లోపే ప్రయత్నించాలన్నారు. వయస్సు ఎక్కువతున్నకొద్దీ సంతానోత్పత్తి స్థాయిలు తగ్గుతాయని, పురుషుల్లో స్పెర్మ్ మహిళల్లో అండాల నాణ్యత వయసుతో పాటు తగ్గుతూ వస్తుందన్నారు. ముఖ్యంగా ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రసవాలు హైరిస్క్ తో కూడుకుంటున్నాయన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ అమతుల్ హఫ్సా మాట్లాడుతూ అత్యాధునిక వైద్యసేవలు, అనుభవజ్ఞులైన వైద్యులు కలిగిన మెడికవర్ హాస్పిటల్స్‌లో స్త్రీలకు, పిల్లలకు ప్రతి ఒక్కరికి నాణ్యమైన, తక్కువ ఖర్చుతో నార్మల్ డెలివరీ రూ.25వేలు, సి సెక్షన్ రూ.35వేలు ప్యాకేజీలు ఉన్నాయని ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగించుకోవాల్సిందిగా కోరారు.



సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీసీలలో అత్యంత వెనుకబడిన వర్గాలైన సంచార జాతుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు సీఎంకు విజ్ఞప్తి చేశారు. హనుమకొండ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ బిసిల సంక్షేమానికి బీసీ కార్పొరేషన్ ఎంబిసిల సంక్షేమానికి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధం గానే సంచార జాతుల సంక్షేమానికి కూడా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పా టు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి నామమాత్రంగా నిధులు కేటాయిస్తున్నా ఆ కేటాయించిన నిధులు సంచార జాతుల కి ఒక్క పైసా కూడా చేరటం లేదు కాబట్టి సంచార జాతులకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దటానికి సంచార జాతులకు కూడా ఒకప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వం సంచార జాతుల పక్షాన ఏ ఒక్క నిర్ణయాత్మక చర్య చేపట్టలేదు, నిర్ణయం తీసుకోలేదు కాబట్టి సంచార జాతులకి న్యాయం చేసే విధంగా రాబోయే బడ్జెట్ లో సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రమేష్, వినయ్, చారి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించాలి

- రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్ రాథోడ్



నవతెలంగాణ-వేలేరు

మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించు కొని ప్రముఖ శైవ క్షేత్రం మల్లి కుదుర్ల గట్టు మల్లి కార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భ క్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా అన్ని రకాల వసతులు కల్పించా లని ఆర్డీఓ రమేష్‌రాథోడ్ ఆదేశించారు. శనివారం ఈవో అద్దంకి నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమిష్టిగా సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. శివరాత్రి రోజున 24/7 వైద్యశిబిరాలు నిర్వహించాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. భక్తులువచ్చి వెళ్లే మార్గంలో ఎటువంటిఅపాయం, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగుచర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని, విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా లైటింగ్ సిస్టం అమర్చాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జాతర సమయంలో వృద్ధులు, వికలాంగులకు సహాయం చేసేందుకు వలంటీర్లను నియమించాలని సూచించారు. మహాశివరాత్రి రోజున భక్త జనానికి ఏ ఇబ్బందులు జరగకుండా అధికారులు, ఆలయ నిర్వాహకులు, మాజీ సర్పంచులు, మాజీ కమిటీ సభ్యులు, నాయకులు తోడ్పడాలని కోరారు.

ఈ సమావేశంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బొజ్జ సమ్మయ్య యాదవ్, తహసిల్దార్ కోమి,ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, ఎస్ఐ సురేష్, ఏఈ కుమారస్వామి, మల్లికుదుర్ల మాజీ సర్పంచ్ గోదలరాజిరెడ్డి, హెల్త్ ఆఫీసర్, ఆర్ ఐ సురేందర్, అర్చకులు మహేష్ శర్మ ఒగ్గు పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ ఉత్త మాటలేనా

నవతెలంగాణ-సుబేదారి

ఎన్నికల హామీలుగా ఉద్యోగులకు , ఉపాధ్యాయులకు మీరిచ్చిన హామీలు ఏమయ్యాయి అని మాజీ మంత్రి డీకే అరుణ అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 4 డిఏలు లేవని, పీఆర్సీ లేదని, బిల్లులు మంజూరుకావడం లేదని, సిపిఎస్ రద్దు చేయలేదు అమలు చేయడం లేదన్నారు. కాలేజి లలో లెక్చరర్‌ల భర్తీ కాలేదు వరంగల్ జిల్లాలో 317 జీవో ప్రకారం చాలా మందికి న్యాయం జరగలేదని,ముఖ్యంగా 2003 డీయస్సీలో ఎంపికైన వారిలో ఎక్కువ మంది స్కూల్ అసిస్టెంట్‌లు వరంగల్ లోనే ఉన్నారు .వారందరికీ ఓపిఎస్ అమలు చేయాలని కేంద్రం జీఓ ఇచ్చినా స్థానికంగా అమలు చేయడం లేదని మరి ఇంకెందుకు కాంగ్రెస్ పార్టీని ఉపాధ్యాయులు నమ్మాలని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

విద్యార్థి దశనుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థి దశ నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు,నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు మంచి బోధన పటిమను ప్రదర్శించినందుకు వారిని అభినందించారు. ఆర్జెడి, డీఈవో, ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు పాఠశాల పాలన వ్యవహారాలను బాధ్యతతో నిర్వహించడంతో వారంతా భవిష్యత్తు పౌరులుగా వారి సామర్థ్యాలను పట్టుదలతో నిర్వహించే అవకాశం కలిగిందని గుర్తు చేశారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఉదయం అసెంబ్లీ మొదలు, రోజువారి తరగతులు, ప్రయోగశాలలో ప్రయోగాలు చేయించడం గొప్ప శుభపరిణామం దీంతోపాటు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, మైదానంలో ఆటలు, సహ పాఠ్య కత్యాలు, విద్యార్థులకు స్లిప్ టెస్టులతో మూల్యాంకనం చాలా ఉల్లాసంగా ఉత్సాహవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేకంగా వారికి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులుగా తమ పాత్ర నిర్వహించిన విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా సురేష్, రాజమ్మ కిరణ్ మై , ప్రసన్న, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దొంగను పట్టించిన ఎలక్ట్రిక్ బస్సు కెమెరా

నవతెలంగాణ-నయీంనగర్

కొత్తగా వచ్చిన ఈవీ బస్సులోని కెమెరా గొలుసు దొంగను పట్టించింది. శనివారం సాయంత్రం హనుమకొండ నుండి హైదరాబాద్ వెళ్లే ఎలక్ట్రిక్ బస్సులో దుగ్గొండి మండలంలోని పొనగల్లు గ్రామానికి చెందిన లడ్డే జమున భాయ్ భర్త ఆనంద్‌రావుతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లడానికి హనుమకొండ బస్‌స్టేషన్‌లో బస్సుఎక్కింది. కండక్టర్ టికెట్ ఇవ్వడం కోసం బస్సు నిలపడంతో బహిర్భూమికి వెళ్లి తిరిగి బస్సు ఎక్కాక తన బ్యాగు తెరిచినట్లు అనుమానంరావడంతో దానిని తెరచిచూడగా అందులో మూడుతులాల బంగారం మాయమైంది.వెంటనే డ్రైవర్, కండక్టర్‌లను అప్రమత్తం చేయడంతో స్పందించిన ఆర్టీసీ బస్‌డ్రైవర్, కండక్టర్ సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలో లో బస్సు నిలిపివేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సీఐ సత్యనారాయణ ఆదేశాల మేర కు ఎస్ఐ ఫణి విచారణ జరిపి బస్సులో అమర్చిన సీసీ కెమెరాల ద్వారా దొంగను పట్టుకున్నట్లు తెలిపారు. విచారణ చేస్తున్నామని మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

నాటుసారా విక్రయదారుడి అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూరు



ప్రభుత్వ నిషేధిత నాటుసారాను విక్రయిస్తున్న వ్యక్తిని శనివారం ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఆర్.సంతోష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శనివారం స్థానిక ఎస్ఐ తిరుపతి పోలీస్ సిబ్బందితో కలిసి మండలంలోని పెద్దాపురంలో పెట్రోలింగ్ నిర్వహిండగా కొందరు అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో కక్కెర్ల సత్యం ఇంట్లో సోదా చేయగా ఇంటి ఆవరణలో రూ.1800లు విలువైన ఆరు లీటర్ల నాటు సారా లభించడంతో నిందితుని పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం ఫిబ్రవరి 23, 2024

వన్యప్రాణుల వేటగాళ్లపై దాడులు

రెండు బైక్‌లు,ఉచ్చుల వైర్ స్వాధీనం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో తాడిచెర్ల సెక్షన్‌లోని శాత్రజ్‌పల్లి బిట్ అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు ఉచ్చుల బిగించి వేటాడుతున్నారనే సమాచారం మేరకు అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు శనివారం తెల్లవారుజామున తాడిచెర్ల సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్ ఆధ్వర్యంలో వేటగాళ్లపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వన్యప్రాణులకు ఉచ్చుల బిగించిన వేటగాళ్లు పరారు కాగా వారివద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, ఉచ్చు బిగించిన వైర్ తీగను స్వాధీనం చేసుకొన్నారు.స్వాధీన పర్చుకొన్న బైక్స్,తీగను కొయ్యూర్ రేంజ్‌కు తరలించినట్లుగా తెలిపారు.ఈ దాడుల్లో తాడిచెర్ల, మల్లారం, గాదంపల్లి బిట్ అధికారులు మహేందర్, శ్రీకాంత్, నరేశ్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ మరమ్మత్తుతో 500ఎకరాలకు సాగునీరు

-ఎమ్మెల్యే జీఎస్‌ఆర్‌కు కతజ్ఞతలు తెలిపిన రైతులు

నవతెలంగాణ-గణపురం



గత కొన్నేళ్లుగా మండలంలోని కొండాపూర్ మాటు నీటి కాలువ పిచ్చి మొక్కలతో పాటు గండ్లు పడి ఆయకట్టు పరిధి రైతులు తమ పంట పొలాలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి ఆయకట్టు రైతులు సమస్యను తీసుకెళ్లడంతో సత్వరం పరిష్కార మార్గంగా కాంట్రాక్టర్ మార్నేని ఉపేందర్‌రావుతో కాలువలోని జంగల్ కటింగ్, గండ్లు పూడ్చుట, పూడికతీత పనులు సకాలంలో చేపట్టడంతో 500ఎకరాల పంట పొలాలకు సమృద్ధిగా నీరు చేరుతుంది.శనివారం కాలువ నిండా నీరు ఆయకట్టు పరిధి మొత్తానికి రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జీఎస్సార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ పి నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ పి నారాయణ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 26 నుండి మర్చి 07వరకు ప్రీ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు రాజీమార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. రాజీ పడదగిన అన్ని సివిల్, క్రిమినల్,వాహన ప్రమాద, పరిహార కేసులు,చిట్ ఫండ్ కేసులు,వైవాహిక కేసులు,ఆస్తి తగాదాలు,అన్ని రకాల ట్రాఫిక్ కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. రాజి మార్గమే రాజా మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతారణంలో ప్రజలు జీవించాలని సూచించారు .

శివపార్వతుల కళ్యాణానికి

ముస్తాబవుతున్న శివకేశవ ఆలయం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెలిశాల గ్రామంలో గల శివకేశవాలయం శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముస్తాబవుతోంది.ఈ ఆలయం దాదాపు 600 ఏండ్ల చరిత్ర కలిగి ఉందని, శివాలయం పూర్తిగా రాతితో కాకతీయుల కాలంలో నిర్మించబడినదని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ ఆలయంలో ప్రతి ఏటా శివనామ స్మరణతో శివరాత్రి పండుగ రోజున శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా శివపార్వతుల కల్యాణం నిర్వహించేందుకు ఆలయాన్ని గ్రామస్తుల సహకారంతో ముస్తాబు చేస్తున్నారు.



ఘనంగాస్వయం పరిపాలన దినోత్సవ

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని వాణి విద్యనికేతన్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వు రజిన్ కుమార్ ఆధ్వర్యంలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించగా డీఈఓ గా వైష్ణవి,ఎంఈఓ గా మణికంఠ, ప్రిన్సిపాల్‌గా జయంత్, వైస్ ప్రిన్సిపాల్ గా హర్షిత, విద్యార్థి ఉపాధ్యాయులుగా సుమారు 60మంది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించారు. కార్యక్రమానంతరం అత్యంత బోధన కనబరిచిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేగొండ డాక్టర్ హిమ బిందు హాజరై మంచి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్ల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, రవీందర్, తిరుపతి, దేవేందర్, శ్రీనివాస్, మధు, సుమన్, ఓంకార్, ఐలయ్య మాలత చైతన్య, శశాంక, ఉజ్వల, శిరోమణి , విద్యార్థులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి 'మార్నేని' పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన గంధం పెద్ద మల్లయ్య ఇటీవల మృతి చెందగా శనివారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్నేని ఉపేందర్‌రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండాపురం మాజీ సర్పంచ్ గంధం ఒధాకర్, నాయకులు చంద్రమౌళి శ్రీను సురేష్ తిరుపతి,రవి, బోదాసు సంపత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కాత్రేవుల ఐలన్నకు చిట్యాల మండల కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం చిట్యాల ప్రెస్‌క్లబ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిట్యాల మండల కళాకారుల అధ్యక్షులు గూడెపు రజనీకాంత్ మాటాడుతూ ప్రజల సమస్యలపై కలాన్ని ఎక్కిపెట్టి నిరంతరం అక్షర శ్రామికుడిగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ఎన్నో సేవలు చేస్తున్నారని ఐలన్నను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మండల గౌరవ అధ్యక్షులు చింతల రమేష్, జానపద గేయ రచయిత దాసారపు నరేష్, బానోతు రాజు నాయక్, గాయకులు పుల్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గిరిజన ప్రాథమిక సహకార సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

గిరిజన ప్రాథమిక సహకార సంఘం మూడు డైరెక్టర్ పదవుల కోసం నేడు సోమవారం నిర్వహించే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి శైలజ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం నిర్వహించే పోలింగ్ మండల కేంద్రంలోని మాడ గెస్ట్ హౌస్‌లో ఉదయం ఎనిమిది గంటల నుండి ప్రారంభమౌతుందని ఓటర్లు పోలింగ్ సమయంలో ఏదైనా గుర్తింపు కార్డు తమ వెంట తీసుకురావాలని కోరారు. మొత్తం ఓటర్ల సంఖ్య 10 86 కాగా ఇందులో పురుషులు 716 మహిళలు 370 ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం అదేరోజు మధ్యాహ్నం ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.





ఎర్రటి ఎండలో గంటలకొద్ది నిరీక్షణ..!

నవతెలంగాణ-గణపురం

దిన దినం పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో బస్‌షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎర్రటి ఎండలో గంటలకొద్దీ రోడ్డుమీద నిల్చుండి తీవ్ర అసహనానికి గురవుతున్నారు. దీనికితోడు మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం. మహిళా ప్రయాణికుల ఇబ్బందులు అంతాఇంతా కాదు.

గణపురం మండలం చెల్పూర్ ప్రధాన రహదారిలో ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రయాణికులు బస్సులో ప్రయాణం చేస్తుంటారు. ఇదే ప్రాంతంలో కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉండడం వల్ల వేల మది కార్మికులు జెన్‌కోలో ఉద్యోగం చేస్తుంటారు. చెల్పూర్ ప్రాంతం నుండి దాదాపు 20గ్రామాల ప్రజలు చెల్పూర్ గ్రామానికి వచ్చి పరకాల-హనుమకొండ-హైదరాబాద్‌కు ప్రయాణం చేస్తుంటారు. దినదినం భూపాలపల్లి జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం, భూపాలపల్లికి 24గంటలు బస్సు సౌకర్యం ఉండడం వల్ల చెల్పూర్ గ్రామం జంక్షన్‌గా మారింది. ఈ గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తారు. చెల్పూర్‌లో బస్టాండ్ లేకపోవడంతో రోడ్డుపైనే బస్సులు ఆగుతాయి. దీంతో ప్రయాణికులు రోడ్ల వెంట నిల్చుంటారు. ఆటోలు కూడా రోడ్డు వైపున నిలుపుకొని ప్రయాణికులను తీసుకువెళ్తుంటారు. బస్ షెల్టర్ లేకపోవడం వల్ల ఉద్యోగులు, ప్రయాణికులు, కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులకు మరుగుదొడ్లు లేకపోవడం వల్ల నరకయాతన పడుతున్నారు. చెల్పూర్ గ్రామంలో కేటీపీపి ఉన్నప్పటికీ బస్టాండ్ నిర్మించడంలో విఫలమయ్యారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ప్రయాణికుల సౌకర్యం కోసం తాత్కాలికంగా నీడను ఇచ్చే బస్టాండ్, తాగునీటి సౌకర్యం, కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నిలువ నీడ లేక రోడ్లపైనే ప్రయాణికుల ఇబ్బందులు



చెల్పూర్ ప్రధాన రహదారిపై ప్రయాణికులు రోడ్ల వెంట నిల్చుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు లేక మంచినీటి సౌకర్యం లేక ఎర్రటి ఎండలో గంటల కొద్దీ నిల్చుంటున్నారు. ఇతర గ్రామాల నుండి వచ్చి వెళ్లే ప్రజలు అవస్థలు చూస్తుంటే బాధగా ఉంది. అధికారులు రాజకీయ పార్టీ నాయకులు స్పందించి బస్ షెల్టర్ నిర్మించాలి.

దుంప నర్సయ్య (గ్రామస్తుడు)

చెల్పూర్‌లో బస్టాండ్ లేక ప్రయాణికుల ఇబ్బందులు

మూత్రశాలలు లేక ప్రయాణికుల అవస్థలు

పారిశ్రామిక ప్రాంతం అయినప్పటికీ సౌకర్యాలు కరువు

ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు



చెల్పూర్ గ్రామం రోజురోజుకు అభివద్ధి జరుగుతున్న దష్ట్యా బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెల్పూర్ గ్రామం నుండి దాదాపు 20గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. వారి అవసరాల నిమిత్తం మరుగుదొడ్లు కూడా లేకపోవడం వల్ల మహిళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ నిర్మించాలి. తాత్కాలికంగా మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలి.

పిన్నింటి శ్రీనివాసరావు (చెల్పూర్ గ్రామస్తుడు)

జెన్‌కో బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది



చెల్పూర్ గ్రామంలో బస్టాండ్ నిర్మాణం కోసం నేను సర్పంచ్‌గా ఉన్నప్పుడు జెన్ డైరెక్టర్‌తో మాట్లాడి విధులు మంజూరు చేయించాను. రెండు ఎకరాల భూమి కూడా కేటాయించాం.కానీ బస్టాండ్ నిర్మాణం ఎందుకు ఆలస్యం జరుగుతుందో తెలియడం లేదు. బస్టాండ్ నిర్మాణం, అంగడి (సంత) కోసం రెండు ఎకరాల భూమి కేటాయించాం. జెన్కో డైరెక్టర్ ఆధ్వర్యంలో నిధులు మంజూరు అయ్యాయి. ఇక్కడ ఉన్న అధికారులు పట్టించుకోకపోవడం వల్ల అది ఆగిపోయింది. బస్టాండ్ నిర్మాణం కోసం దాదాపు 50లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. బస్టాండ్ లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నడిపెల్లి మధుసూదన్‌రావు (మాజీ సర్పంచ్)

టాలెంట్ టెస్టుతో విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికిత

ఎస్‌ఎఫ్‌ఐ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు సకినాల వికాస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థుల్లో ఉన్న సజనాత్మకతను వెలికి తీయడమే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లక్ష్యం అని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు సకినాల వికాస్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వివిధ ప్రైవేటు పాఠశాలలో టెన్త్ టాలెంట్ టెస్ట్ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సకినాల వికాస్ మాట్లాడుతూ... టెన్త్ టాలెంట్ టెస్ట్ జిల్లావ్యాప్తంగా మూడు రోజుల పాటు జరుగుతాయని, ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై పోరాటంలో ఎస్ఎఫ్ఐ ముందు ఉంటుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ అనంతరం విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రతి మండలం నుంచి టాప్ టెన్ మెంబర్స్‌ను సెలెక్ట్ చేసి అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి టాలెంట్‌టెస్ట్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డిగ్రీ కళాశాల కమిటీ సభ్యులు నందకిషోర్,ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ సభ్యుడు ప్రకాష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డిని మెజార్టీతో గెలిపించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య

నవతెలంగాణ-వాజేడు

ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టీఎస్ యుటీఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోడెం సమ్మయ్య కోరారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతారని,నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్లుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కాంమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. వాజేడు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలు ధర్మవరం, పేరూరు, పెద్ద గొల్లగూడెం, వాజేడు, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. వాజేడు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, ఆశ్రమ పాఠశాల పనిచేస్తున్న పండిట్ పి ఈ టి ల ను అప్గ్రేడేషన్ చేయాలని చేయాలని కెజిబివి ఆశ్రమ పాఠశాల పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ములుగు జిల్లా కార్యదర్శి కొండ చెంచయ్య, వాజేడు మండల ప్రధాన కార్యదర్శి రాజేష్ ఉపాధ్యక్షులు పావురాల శ్రీనివాస్, కోశాధికారి కుమార్‌బాబు పాల్గొన్నారు.



పోడు రైతులపై దాడి సరికాదు

సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

పోడు రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడి సరైంది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సిపిఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు పోడురైతులపై చేసిన దాడులను ఖండిస్తున్నట్లు తెలిపారు. గత 20ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యంగా రైతులు, మహిళలను చూడకుండా దాడి చేయడం బాధాకరమన్నారు. 150 మంది ఫారెస్ట్ బృందం పోడుసాగు చేసుకున్న రైతులను విచక్షణారహితంగా కొట్టి, అక్రమంగా వారిపై కేసులు పెట్టడం హేయమైన చర్య అన్నారు. ఆ రైతుల వద్ద సుమారు 5 లక్షల రూపాయల లంచం తీసుకున్నట్లు తెలిపినప్పటికీ అధికారులు ఇప్పటి వరకు విచారణ చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏముందో అర్థం కావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. భూపాలపల్లి డిఎఫ్ఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మాతంగి రామచందర్, నేరెళ్ల జోసెఫ్, పీక రవికాంత్, పొన్నగంటి రాజేష్, చంద్రయ్య,తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.



విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులు, ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎండీ ఇర్షద్ ఖాన్, మండల విద్యాశాఖ అధికారిగా నైసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జి అర్చన, ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులు వ్యవహరించి, వారి అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాణాల సుధాకర్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని పాత్ర అనిర్వచనీయమైందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాణాల సుధాకర్, ఉపాధ్యాయులు భూక్య సక్రు, ఎండి అక్బర్ పాషా, జీవన్ లాల్, కోడూరు సమ్మయ్య, సుతారి పాపారావు, జయపాల్, గోరంట్ల రాజేష్, వెంకటేశ్వర్లు, శ్యాంసన్, పిడి విజయ, జి శ్రీదేవి, మోహన్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి

డీఎంహెచ్ఓ గోపాల్‌రావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వైద్యులు, సిబ్బంది రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. శనివారం మండలంలోని రొయ్యూర్(చెల్పాక) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు చికిత్స, ఉచిత మందులు ఇవ్వాలన్నారు. మర్యాదపూర్వకంగా వారితో మాట్లాడి వారిలో మనోధైర్యాన్ని నింపాలన్నారు. అలాగే సెంటర్‌లోని మందుల నిల్వల గది, ల్యాబ్ టెక్నిషియన్, రిజిష్టర్ లను పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విధులు చేపడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి చంద్రకాంత్, స్టాఫ్‌నర్సు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి నాగజ్యోతి పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన మోడీ జగ్గారావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా జగ్గారావు కుటుంబాన్ని శనివారం టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులతో నాగజ్యోతి మాట్లాడుతూ జగ్గారావు మృతి బాధాకరమని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండలం అధ్యక్షుడు నరసింహ నాయక్, ఇర్ప.విజయ, చందులాల్, లావుడ్య రాంచందర్, గజ్జి యెలెందర్, జెల్లెల కొమురయ్య, సంతోష్, కుమార్, ఆరె నరేష్, కుమార్, ఎ. మొగిలి, వెంకన్న, శ్యామ్, మడికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల రహదారిపై పల్టీ కొట్టిన కారు

తప్పిన పెను ప్రమాదం..

అధికారులు రోడ్డును ఇక పట్టించుకోరా..?

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం పస్రా-లింగాల గుండాల రహదారి ఆరు కిలోమీటర్లు తారు రోడ్డు పోయకుండా కాంట్రాక్టర్ కంకరపోసి గత సంవత్సరం నుండి వదిలేశారు. ఆ రోడ్డు రాళ్ల తేలి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే 10 నుండి 20 కార్లు పల్టీలు కొట్టాయి. చాలామంది ప్రమాదంలో కాళ్లు చేతులు విరగొట్టుకున్నారు. అంగవైకల్యంగా మారారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం ఖమ్మం నుండి మేడారం వెళ్తున్న కారు రోడ్డు ప్రమాదంగా మారడంతో పల్టీలు కొట్టి లోయలో పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హామీ జరగలేదు. లింగాల-కొడిశల మధ్యలో ఆరు కిలోమీటర్లు తారు వేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అధికారుల అండతో ఎంతోమంది ప్రయాణికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఈ విషయం వివిధ మాధ్యమాల ద్వారా, సోషల్ మీడియా ద్వారా కూడా తెలియజేసినప్పటికీ, ప్రభుత్వం కానీ, సంబంధిత ప్రభుత్వ అధికారులు కానీ ఇప్పటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆదివాసీ గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. మరి ఎవరైనా రోడ్డు ప్రమాదంలో చస్తే తప్ప అప్పటివరకు ఈ రోడ్డును పట్టించుకోరేమో? ప్రయాణికులు, స్థానిక ఆదివాసి నాయకులు ఆదివాసి గిరిజనులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు కోడిసెల్ నుంచి లింగాల వరకు ఆరు కిలోమీటర్లు తారు రోడ్డు పోసి ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నారు.

పూర్తిస్థాయిలో అందరిని రైతు భరోసా

- రైతులందరికీ రుణ విముక్తి చేయాలి

నవతెలంగాణ-జనగామ

జిల్లాలో రైతులందరికీ ఇప్పటివరకు పోలీస్ స్థాయిలో రైతు భరోసా డబ్బులు అందలేదు. వ్యవసాయ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ఇప్పటివరకు జిల్లాలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలిగిన రైతులకు మాత్రమే డబ్బులు వారివారి ఖాతాలో జమఅయినట్లు తెలుస్తుంది. మిగిలిన రైతులందరూ రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో రెవెన్యూ అధికారులు గుర్తించిన ప్రకారం 1,96,360 మంది రైతులు అర్హులుగా గుర్తించారు. వీరికి గాను మొత్తం రూ.2,426, 563, 710 లు జమ కావలసి ఉంది. ఇందులో 1,27,479 మంది రైతులకు రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో 1,01,18, 346 రూపాయలు జమయ్యాయి. మిగిలిన రైతులంతా రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు.

రైతు రుణమాఫీ ...

జిల్లాలో రూ.2లక్షలలోపు రుణమాఫీ కోసం 59,718 మంది రైతులు అర్హులుగా గుర్తించగా వారిలో 58,317 మందికి రైతు రుణమాఫీ జరిగినట్లు జిల్లా వ్యవసాయఅధికారితెలిపారు.1401 మంది రైతులకు రుణమాఫీకావాలసి ఉంది.

ఏకకాలంలో రైతుబంధు అందించాలి : కె.శ్రీనివాసరావు, జనగామ



రైతులకు విడతల వారీగా కాకుండా అర్హులందరికీ ఏకకాలంలో రైతుమందు డబ్బులు ఇవ్వాలి. సంవత్సరానికి రెండు దఫాలు పెట్టుబడి సాయం అందిస్తే రైతుకు భరోసాగా ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిదాకా మొదటిసారి బ్యాంకులో డబ్బులు వచ్చాయి. చాలా ఆలస్యమైంది పెట్టుబడికి చాలా ఇబ్బంది కలిగింది.

ప్రభుత్వమే దాణా సరఫరా చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామాలలో గొర్రెలు, మేకల మేతకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే దాణా సరఫరా చేయాలని గొర్రెల, మేకలపెంపకం దారుల (జీఎంపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు.చిల్పూర్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని పశు వైద్యశాలల్లో మూగజీవాలకు ఔషధమందులు అందుబాటులో ఉంచాలన్నారు. పోషణ భారంగా మారిందని మేత వనరులు కోసం దూర ప్రాంతాలకు వలస వెళ్ల వలసిన పరిస్థితులు నెలకొందన్నారు. ప్రభుత్వం గొర్లకాపరుల సమస్యలపైన దృష్టి సారించి, జీవాలకు దాణాను ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు.

పనులు పూర్తిచేసి సాగునీటిని అందించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలో ఉప్పుగళ్లు గ్రామంలో నిర్మించిన రిజర్వాయర్ నుండి పాలకుర్తికి వెళ్లే వరదకాలువ ను పూర్తి చేసి సాగునీరు అందించాలని సిపిఐ మండల కార్యదర్శి జువారిరమేష్ అన్నారు. మండలంలోని తమ్మడపల్లి ఐ, అల్వార్ బండతండా, జఫర్‌గడ్, హిమ్మత్‌నగర్, తమ్మడపల్లి (జి), ముగ్ధున్ తండ గ్రామ రైతన్నలకు సాగునీటిని కోరుతూ శనివారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వరద కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు మండలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరద కాలువ పనులు నేటికి పూర్తి కానీ దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పెండ్యాల సమ్మయ్య, మంద బుచ్చయ్య, ఎర్రంసతీష్, ఎర్రం యాదగిరి, గడ్డిరాజు ,పెండ్యాల కొమురయ్య, బుల్లె సాయిలు, బుల్లె రాములు, నాగరాజు, చిల్లర రాజు, నల్లా సమ్మిరెడ్డి, బుస రాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆశయ సాధనలో భాగంగా ఎన్ఎస్‌యుఐ నాయకులు అభిషేక్ తండ్రి ఆనంద్ అనారోగ్యంతో ఉండగా జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ శనివారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన వ్యక్తులని కాపాడుకోవడం మా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు క్యాసాగళ్ల కార్తీక్, సతీష్, మల్లికార్జున్, గుణశేఖర్, సంతోష్, రఘు, యశ్వంత్, శ్రావణ్, ప్రేమ్, అభిషేక్, నందు తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో దుర్గేష్ మృతి

నవతెలంగాణ-జనగామ



రైలు ప్రమాదంలో జనగామ పట్టణానికి చెందిన ఎడ్ల దుర్గేష్ (45) మృతి చెందిన సంఘటన జనగామ రైల్వే స్టేషన్లో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం జనగామ పట్టణానికి చెందిన దుర్గేష్ శనివారం ఉదయం హైదరాబాదు వెళ్లి సికింద్రాబాద్ రైల్వే నిలయంలో తమ విధులు నిర్వహించి తిరిగి భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లో జనగామకు వస్తున్న క్రమంలో జనగామ రైల్వే స్టేషన్‌లో ఆగకముందు రన్నింగ్ ట్రైన్ దిగే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు రైలు కింద జారిపడి అక్కడికక్కడే మతి చెందాడు.

నిరుపేద కుటుంబానికి సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రానికి చెందిన కర్నేకంటి రాజేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవల్లి సోమయ్య శనివారం మతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటాచారి, భైరు భార్గవ్, బొబ్బల శ్రీనివాస్, ఎడవెల్లి సునీల్ మహాజన్, కత్తుల నరేష్ యాదవ్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, మామిండ్ల యాకయ్య, సలేంద్ర సంపత్ యాదవ్, గాదేపాక రాములు, అవిరినేని సోమేశ్వర రావు, కమ్మగాని పరమేశ్వర్, ఎండీ సలీం, వీరమనేని నర్సింహారావు, మామిండ్ల సోమయ్య, గాదెపాక రాంచంద్రం, కామారపు సునీల్, వంగ అశోక్, గడపురం భాస్కర్, పసులాది ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి కేజీకేఎస్ నేతల పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం లోని బండ్లగూడెం గ్రామానికి చెందిన గైని శ్రీను అనే గీత కార్మికుడు శనివారం ప్రమాదవశాత్తు మోకు జారీ కింద పడటంవల్ల పక్కటెముకలు విరిగి,తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన వారు వెంటనే ఆసుపత్రికి తరిలించారు. హాస్పిటల్లో శ్రీనును కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బల్నే వేంకట మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జోన్నగోని శ్రీనివాస్,బండపల్లి శంకరయ్య, లింగాల ఘనపూర్ మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ పరామర్శించారు.

మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్



గ్రామాలలో నర్సరీ లో పెరుగుతున్న మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదనపు డిఆర్డిఓ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట, అల్వార్ బండతండా గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించిన అదనపు డీఆర్‌డీఓ చంద్రశేఖర్, ఎంపీడీఓ సుమన్. నర్సరీ నిర్వాహకులకు సూచనలు నర్సరీ సిబ్బందికి వేసవి నేపథ్యంలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైమరీ బెడ్స్ లో కూడా విత్తనాలు నాటి నారు జరమినేషన్ అయ్యేలా చూడాలని,ఖాళీగా ఉన్న బాగ్స్ లో సీడ్ లేదా నారు మొక్కలు నాటి, వేసవి తాపాన్ని తట్టుకునేలా మొక్కలకు సమయానికి నీరందించాలి. తడి ఉంచేందుకు మల్చింగ్ పద్ధతులను అనుసరించడం, నీటి సమర్థవంతమైన వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించేందుకు నీటి నిల్వను మెరుగుపర్చడం, నీటి పొదుపు చర్యలు తీసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. నర్సరీల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులు పాటించడంతో పాటు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా మొక్కలకు తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని నర్సరీ సిబ్బందికి ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లోని నాణ్యమైన విద్య : డీఎస్.వెంకన్న

నవతెలంగాణ-పాలకుర్తి



గురుకుల పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని రాష్ట్ర గిరిజన గురుకుల విద్యాలయాల ఉప కార్యదర్శి డిఎస్ వెంకన్న సూచించారు. శనివారం మండలంలోని గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలకు పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ అధ్యక్షతన వీడు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థినిని, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు.

ప్రపంచం మెచ్చుకునేలా, భారతదేశ గర్వించేలా విద్యార్థినిలు విద్యలో రాణించాలన్నారు. ఐఐటి, సివిల్స్, మెడికల్, ఇంజనీరింగ్ రంగాల్లో గిరిజన గురుకుల పాఠశాలల చదువుకున్న విద్యార్థులు ప్రతిభను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంగీత సాగర్, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

రైతులు ఆందోళన చెందవద్దు : ఎమ్మెల్యే కడియం

- బోడబండ తండాకు 6నెలల్లో సాగునీరు
- మల్లన్నగండి ఎడమకాలువ పరిశీలన



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రైతులు పండించే ప్రతీ ఎకరానికి వందశాతం సాగు నీరు అందించే బాధ్యత నాదని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్‌మండలం ఫతేపూర్,గార్లగడ్డ తండా గ్రామాల పరిధిలోని పంట పొలాలను ఎమ్మెల్యే శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగునీరు విషయమై రైతులను అడిగి తెలుసుకున్నారు. మల్లన్నగండి రిజర్వాయర్ నీటిపంపింగ్ సరళిని పరిశీలించారు. నీటి పారుదలశాఖ అధికారులతో మాట్లాడి వచ్చే 15రోజులు రిజర్వాయర్‌లోకి నీటి పంపింగ్ కొనసాగాలని ఆదేశించారు. రిజర్వాయర్ వద్దే స్థానిక రైతులతో ముఖాముఖీ నిర్వహించగా, సాగునీటి సమస్యలపై గిరిజన తండాల రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పంట పూర్తినాటికి వందశాతం నీటిని అందిస్తానని హామీ ఇచ్చారు. మల్లన్న గండి ఎడమ కాలువ నిర్మాణానికి సర్వే పూర్తయి భూసేకరణ జరిగిందన్నారు. త్వరలోనే ఎడమ కాలువ నిర్మాణం పూర్తిచేసి రైతులకు నీరందిస్తామని వెల్లడించారు. వారం రోజుల్లోగా నీటి పారుదల శాఖ అధికారులు, ఆర్డీఓ, సంబధిత అధికారులతో సమీక్షా నిర్వహించి సమస్య పరిష్కారం చేస్తానన్నారు.

లక్షా80వేల ఎకరాలకు దేవాదులతో సాగునీరు అందుతుందన్నారు. సాంకేతిక సమస్యలతో గత నెల రోజులు మోటార్లు నడవకపోగా, రిజర్వాయర్లలో నీటి నిలువలు పడిపోయాయని అన్నారు. వారం రోజులుగా తిరిగి మోటార్లు నడుస్తున్నాయన్నారు. ఏదేమైనా రైతుల పంటలకు నష్టం కలగకుండా నీటిని అందిస్తానని బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తనదృష్టికి తీసుకురావాలని సూచించారు.

బోడబండ తండాకు 6నెలల్లో సాగు నీరు అందిస్తానని, తండా రైతులకు హామీఇచ్చారు. వచ్చే వర్షాకాలంలోపు పైపులైన్ సామర్థ్యం పెంచి చెరువు నింపి రెండు పంటలకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చిర్ర నాగరాజు, నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, మామిడాల లింగారెడ్డి, నాగరబోయిన యాదగిరి, శ్రీరాములు, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, రంగు రమేష్,నీలరాజు, స్వామినాయక్, బొమ్మిశెట్టి బాలరాజు, షకీల్, బానోత్ రూప్ల నాయక్, భూక్య సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

- టెండర్ దారులే కొబ్బరికాయలను విక్రయించాలి
- అభిషేకాల సామాగ్రిలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు
- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదేశించారు. ఈనెల 25 నుండి మార్చి ఒకటి వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శనివారం స్టేషన్ఘన్పూర్ ఆర్డీఓ డిఎస్ వెంకన్న అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ జాతర సమీపిస్తున్న తరుణంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను త్వరిత గతిన పూర్తి చేసేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 26న స్వామివారి కళ్యాణం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని సూచించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఘాట్ రోడ్ మార్గంలో క్యూ లైన్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉచిత దర్శనాలకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ఘాట్ రోడ్డు మార్గంలో భక్తుల సౌకర్యార్థం మ్యాట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్యపై ప్రత్యేక దష్టి పెట్టాలని, త్రాగునీటి సమస్య నివారణకు అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పరిశుభ్రతను పాటించేందుకు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 26న స్వామి వారి కళ్యాణం సందర్భంగా రెండు 63 కెవి జనరేటర్ లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అభిషేకం సామాగ్రిలో కల్తీ ఉన్న, తక్కువ సామాను ఉన్న, నాణ్యత లోపించిన టెండర్ దారునిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు కొబ్బరికాయలు విక్రయించేందుకు టెండర్ దారులు మాత్రమే ఉండాలని బినామీలు ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆలయానికి బకాయిలు ఉన్న బకాయిదారులు కొబ్బరికాయలను విక్రయించకూడదని స్పష్టం చేశారు. బినామీలు కొబ్బరికాయలు విక్రయించడం పట్ల ఆలయ అధికారులపై రోహిత్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్కింగ్ స్థలాలపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. అనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్‌తో కలిసి రోహిత్‌సింగ్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, డిపిఓ స్వరూప, తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాములు, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రాధా కిషన్, వివిధ శాఖల డీఈలు సంధ్య, రామలింగాచారి, రాంబాబు, అశోక్ కుమార్, ట్రాన్స్కో ఏ డి ఏ శ్రీనివాస్, వివిధ శాఖల ఏఈలు ప్రశాంతి, రణధీర్ రావు, వైద్యాధికారి సిద్దార్థ రెడ్డి, ఎక్సైజ్ శాఖ సిఐ సంతోష్ రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, మండల పశు వైద్యాధికారి అశోక్ రెడ్డి లతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలిపించండి : సీఐటీయూ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ప్రజాక్షేత్రంలో నిత్యం పనిచేసే ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగా సందీప్‌లు పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల మద్దతు తో ఎమ్మెల్సీగా ఎన్నికైన నర్సిరెడ్డి ఆనాటి నుండి ఉపాధ్యాయ అధ్యాపకుల గొంతుకగా నిరంతరం పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో తనకు గల అన్నిఅవకాశాలను సమర్ధవంతంగా వినియోగించారని అన్నారు .కేజీబీవీ, యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు వేసవి సెలవులతో సహా 12 నెలల జీతం వచ్చేలా చేయడంలో కషి చేశారు. తెలంగాణ మొదటి పిఆర్సిని కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింప చేయడంలో 120రోజుల ప్రసూతి సెలవులను సాధించడంలో ఆయన అద్వితీయమైన కృషి చేశారన్నారు. మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలకు ఏర్పడిన న్యాయమైన ఆటంకాలను అధిగమించి బదిలీలు జరిగే విధంగా తన కషి ద్వారా ఉత్తర్వులు సాధించారు. పదోన్నతనులు, జీరోవన్‌జీరో పద్దు ద్వారా వేతనాల చెల్లింపు కోసం కృషి కొనసాగుతుందన్నారు.

ఉపాధ్యాయుల శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని కేర్‌టేకర్లను నియమించి ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలని ఇటీవల జారీ చేసిన అసంబద్ధమైన టైం టేబుల్ సవరించాలని కోరారు. అనేక సభలకు ప్రాతినిధ్యం వహించడం పాటు వారి పోరాటానికి అండగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచినప్పటి నుంచి అలుగుబెల్లి నర్సిరెడ్డి వారి గొంతుకగా ప్రాతినిధ్యం వహిస్తున్న తీరును మనం గమనిస్తూ చూస్తున్నామని, శాస్త్రీయ దృక్పథం నిజాయితీ నిబద్ధత అవగాహన కలిగిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అలుపెరగకుండా శ్రమిస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఒకటి ఓటుతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్, సిఐటియు నాయకులు మాసంపల్లి నాగయ్య పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

నవతెలంగాణ-పాలకుర్తి



నియోజకవర్గ కేంద్రం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రమాదాలను నివారించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించారు. రాజీవ్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సుల రద్దీతోపాటు ప్రైవేటు వాహనాలరద్దీ, నిత్యం ప్రజలతో సందడిగా మారడంతో రాజీవ్ చౌరస్తాలో ప్రమాదాలను నివారించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆర్టీసీ బస్సులతోపాటు ప్రైవేటు వాహనాలను బస్టాండుకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని రాజీవ్ చౌరస్తా ప్రజలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దష్టికి తీసుకువచ్చారు. ఈనెల 16న రాజీవ్ చౌరస్తాలో బస్సును లారీ ఢీకొనడంతో అదుపుతప్పిన లారీ రాజీవ్ చౌరస్తాలో గల పాన్‌షాప్‌లోకి దూసుకెళ్లింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖతో పాటు ప్రజలు రాజీవ్ చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను కోరారు.

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించడంతో శనివారం రాజీవ్ చౌరస్తాలో రిమ్బుల్ స్ట్రిప్స్ ను రాజీవ్ చౌరస్తాకు 4 వైపుల ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేసిన కృషి అభినందనీయమని రాజీవ్ చౌరస్తా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదాల నివారణ చర్యలకు ప్రజల ప్రాణాలు కాపాడేందుకు దోహదపడుతుందని అన్నారు.

ఆదర్శలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు లేక విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని తక్షణమే సమస్యను పరిష్కరించాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు గంగాపురం మహేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పొదల లవకుమార్ డిమాండ్ చేశారు. రఘునాథపల్లి మండలం, వెల్ది గ్రామంలోని ఆదర్శ పాఠశాలలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు పరిశీలించారు.ఆదర్శ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆదర్శ పాఠశాలలోని వాటర్ ప్యూరిఫై పాడై రెండేండ్లు కావస్తున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ఆరోపించారు. మండిపోతున్న ఎండలకు, విద్యార్థులకుతాగునీరు లేక అల్లాడుతున్నారని వాపోయారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. స్థానిక బాలికల హాస్టల్ లో కూడా విద్యార్థులు అనేక సమస్యలతో సతమతం చెందుతున్నారన్నారు. బాలికలకు పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినడానికి, డైనింగ్ హాల్ లేక పిల్లలు ఎండలో తినవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం చొరవ తీసుకొని తక్షణమే డైనింగ్ హాల్ మంజూరు చేయాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే, స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు బాసకర్ల మనీత్, రాజ్, అఖిల, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు సాగునీరు అందించేందుకు చర్యలు

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం నీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి సాగునీటి సమస్యను నివారించేందుకు దిశాన్ని ఉద్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాలువలపై ఆధారపడి రైతులు పంటలను సాగు చేసుకున్నారని తెలిపారు. పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని, కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ఆదేశించారు. రైతులు సాగు చేసుకున్న చివరి ఎకరాకు సాగునీరు అందించాలని సూచించారు. సాగునీటి సమస్య తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలని, ప్రస్తుత తరుణంలో పంటలకు సాగునీరు అత్యవసరమని తెలిపారు.

పాలకుర్తి, దేవరుప్పుల మండలాల రైతులకు దేవాదుల కాలువ ద్వారా సాగునీటి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. సాగునీటి సరఫరా పై నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీరు అందిస్తే రైతులకు కొండత అండగా నిలుస్తామని, రైతుల జీవనోపాధికి సాగునీరు మైలురాయని అన్నారు. రైతులకు సాగునీటి కష్టాలు తగ్గించడానికి ప్రతి నీటిపారుదల శాఖ అధికారి బాధ్యతగా పనిచేసే పంటలను కాపాడేందుకు దష్టి పెట్టాలన్నారు. రైతులందరికీ సాగునీరు అందించి పంటలను కాపాడేందుకు రైతులకు భరోసా కల్పించే విధంగా అధికారులు చొరవ చూపాలి అన్నారు.

ప్రభుత్వ హామీల అమల్లో వేగం పెంచాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-జనగామ



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలులో వేగం పెంచాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. జనగామ సిపిఐ కార్యాలయం గబ్బెట్ట గోపాల్ రెడ్డి భవన్ లో కావటి యాదగిరి అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల విషయం ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న రీతిలో అమలవుతున్నాయని అన్నారు. తక్షణం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని, పంటల బీమా పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పించన్లపెంపు లాంటి హామీల అమలుకు తక్షణం పూనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జనగామ జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సిపిఐ సత్తా చాటాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, నాయకులు చొప్పరి సోమయ్య, రావుల సదానందం, చామకుర యాకూబ్, జువారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సంతోష్ కుమార్

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఓరుగంటి సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కరాటే, కుంగ్ ఫు, తైక్వాండోకు సంబంధించిన సీనియర్ మాస్టర్లు ఏర్పాటు చేసిన సమావేశంలో మాస్టర్లు ఎండి సలీం పాషా, పెసరు సారయ్యల ఆధ్వర్యంలో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీకి చెందిన మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ను జిల్లా అధ్యక్షులుగా, టైక్వాండో అకాడమీకి చెందిన ఎండి అబ్బాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమిక్ చెందిన ప్రణయ్ కోశాధికారిగా ఎన్నుకున్నారు.

అలాగే న్యూ స్టార్ చైనీస్ కుంపు అకాడమీకి చెందిన ఎండి సలీం పాషా జిల్లా ఆస్మో చైర్మన్ గా, గౌరవ సలహాదారులు గా షావలిన్ డ్రంకెన్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్ పెసరు సారయ్య ఎన్నిక కాగా కుంగ్ ఫూ డో అకాడమీకి చెందిన వంగ శ్రీనివాస్, రెడ్ స్టార్ కుంగ్ ఫు అకాడమీకి చెందిన బి బాలు కుమార్, జేకేఎస్ అకాడమీకి చెందిన బెజరమైన శ్రీనివాస్ లు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఓరుగంటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యలలో గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితీసి కరాటే బలోపేతానికి కృషి చేస్తానని,కరాటే మాస్టర్ల సమస్యలపై పోరాడుతానని, తనపై నమ్మకంతో ఇచ్చిన భాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని మాస్టర్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

మోకు దెబ్బ మండల అధ్యక్షులుగా అఖిల్ గౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గౌడ జనహక్కుల పోరాట సమితి జనగామ మండల అధ్యక్షుడుగా బండి అఖిల్ గౌడ్ ను నియమించినట్లు ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్ల బాలరాజు గౌడ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అఖిల్ గౌడ్ మాట్లాడుతూ థాంకు అవకాశం ఇచ్చిన కుల పెద్దలకు కతజ్ఞతలు చెప్పారు. గీత కార్మికుల సంక్షేమానికి, అభివద్ధికి తన వంతు కషి చేస్తానన్నారు.

హెల్త్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకొనాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



గ్రామాలలో హెల్త్ సబ్ సెంటర్ ద్వారా ఆరోగ్యశాఖ అందించే బిపి షుగర్ పరీక్షలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని గూడూరు హెల్త్ సబ్ సెంటర్ లో శనివారం 30 సంవత్సరాలు పైబడిన ప్రజల కీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ అందులో బిపి షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఎన్ సి డి. స్క్రీనింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఈనెల 20 నుండి హెల్త్ సబ్ సెంటర్ పరిధిలోగల అన్ని గ్రామాలలో పరీక్షలు చేస్తున్నామని , స్థానిక ప్రజలు ఇట్టి కార్యక్రమమును ఉపయోగించుకొని తమ ఆరోగ్యమును పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. చంద్రకళ స్థానిక ప్రజలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్రపై పోటీలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని వనపర్తి గ్రామ సమీపంలోని పివిఆర్ పాఠశాలలో ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో 30 మంది విద్యార్థులు పాల్గొనగా పప్పు ప్రశంస 9వ తరగతి మొదటి స్థానంలో నిలువగా గూడ దీపిక తొమ్మిదో తరగతి పెండల అక్షర 8వ తరగతి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.

యూరియా కొరత లేదు..

- రైతులు అధైర్య పడొద్దు
- వ్యవసాయాధికారి భాస్కర్



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

తొర్రూర్ మండలంలో రైతులకు అవసరమైన మేర యూరియాను అందిస్తామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారి భాస్కర్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రబీ సీజన్‌లో మండలంలో 3400 పైచిలుకు మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు ఇవ్వడం జరిగిందని, ప్రతిరోజు 60 నుంచి 80 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, రైతులకు అవసరం మేర యూరియా ప్రతిరోజు అందిస్తామని భాస్కర్ తెలిపారు.

డంపింగ్‌యార్డ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మునిసిపాలిటీకి చెందిన డంపింగ్ యార్డ్, పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం (స్థానిక సంస్థల) అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు. ఈసందర్భంగా మునిసిపాలిటీ నుంచి ఎంత చెత్త సేకరణ జరుగుతోంది, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయని అడిగారు. రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నుల చెత్తను ట్రాక్టర్లు, ఆటోల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను యార్డులో వేరు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్, ఇతర ప్రాంతాలలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసి, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎస్.రవీందర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ కర్ణాకర్, తోట రాజేష్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

- అదనపు కలెక్టర్ లెనిన్‌వాత్సవ్‌టొప్పో
- ఆశ్రమ పాఠశాలల తనిఖీ..

నవతెలంగాణ-గూడూరు



విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్ టోప్పో అన్నారు. శనివారం మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, బాలుర ఆశ్రమ పాఠశాల, మర్రిమిట్ట గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. స్టోర్ గదులను, వంట గదులను, వసతి గృహాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. అయోధ్యపురం గ్రామంలోని నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో సత్యనారాయణ, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు

మూడో రైల్వే లైన్ ఎట్లా వేస్తారు..?

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, శంతన్‌రామరాజు
- రైల్వేలైన్ పనుల పరిశీలన

నవతెలంగాణ-మహబూబాబాద్



నాలుగో నెంబర్ ఫ్లాట్ ఫారం లేకుండానే మూడో లైన్ ఎట్లా వేస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అధికారులను ప్రశ్నించారు. శనివారం శంతన్ రామ రాజు మూడో రైల్వే పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. మూడో లైన్ నిర్మాణంతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో వరంగల్ తరహాలో నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించాల్సి ఉంది. కాని ఇందుకు భిన్నంగా పనులు జరుగుతున్నాయని తెలుసుకున్న శంతన్ రామరాజు రైల్వే అధికారులను ప్రశ్నించారు. అయితే పైఅధికారుల ఆదేశానుసారమే పనులు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్‌గా ఎంపికై రూ.39కోట్లతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్న క్రమంలో మూడో లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. అయితే కొత్తగా వేస్తున్న లైన్‌కు రెండువైపులా ఫ్లాట్ ఫారాలను నిర్మించాల్సి ఉండగా శ్రీనివాస్ టాకీస్ వైపు నిర్మించకపోవడం సరైందికాదన్నారు. రోజూ ఐదువేల మందికిపైగా ప్రయాణీకులు, ఐదు లక్షలకుపైగా ఆదాయంతో కాజీపేట- విజయవాడ జంక్షన్ల మధ్య ముఖ్య స్టేషన్‌గా మహబూబాబాద్ విరాజిల్లుతోందని తెలిపారు. ఇంత రద్దీవున్న స్టేషన్‌లో మౌళికసదుపాయాల కల్పన పక్కాగా ఉండాల్సినా కూడా అధికారులు సరైన ప్రణాళికతో ముందుకు పోవడంలేదని ఆరోపించారు. అదేవిధంగా ఇంతపెద్ద స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కూడా ఇంకోటి నిర్మించాలని సూచించారు. మూడోలైన్ పూర్తయితే పార్కింగ్ ప్లేస్ పోనూ రాకపోకలకు ఇబ్బంది అయ్యే ప్రమాదం ఉందని, కాబట్టి క్లబ్ పక్కనుండి కూడా స్టేషన్‌కు గేట్ నిర్మిస్తే శ్రీనివాస సెంటర్‌లో ట్రాఫిక్ చాలావరకు తగ్గుతుందన్నారు. ఈకార్యక్రమంలో సాయికిరణ్ నేత, జక్క శంతన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మికి ఘన సన్మానం..

నవతెలంగాణ-బయ్యారం:



ఇటీవల మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన కొండపల్లి లక్ష్మిని శనివారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేయడంతో ఆమె కష్టాన్ని, సేవలను గుర్తించిన అధిష్టానం తిరిగి రెండోసారి గాంధీ భవన్‌లో ఫిబ్రవరి 20వతేదీన మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధల చేతుల మీదుగా నియామక పత్రం అందుకని బయ్యారం వచ్చిన శుభ సందర్భంలో బయ్యారం సొసైటీ కార్యాలయంలో శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి సన్మానించినట్టు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ఎన్నో పదవులు అధిరోహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. తనను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందరికీ కొండపల్లి లక్ష్మీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీను, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, మహిళా నాయకురాలు నందిపాటి భవాని, నాయకులు పగడాల శ్రీనువాస్, వీరబోయిన సంపత్, ఐఎన్‌టీయూసీ మండల కార్యదర్శి బరిగెల ఉపేందర్, గుంజ వీరస్వామి, పెద్దినేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బోడ రమేష్, పోతుగంటి సుమన్, మండల ఎక్స్ ఆఫీసియో మాజీ మెంబర్ బాబా, తిరుమల పెద్ద చంద్రారెడ్డి, గంద్రాతి భాస్కర్ రెడ్డి, పెద్దగౌడ్ బస్వా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సుందర్‌రాజ్‌యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- మెపా మహబూబాబాద్ పట్టణ కమిటీ

నవతెలంగాణ-గూడూరు



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) మహబూబాబాద్ పట్టణ కమిటీ అధ్యక్షులు చొప్పరి ప్రశాంత్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల మెపా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి బహుజన నేత, తెలంగాణ ఉద్యమ నేత సుందర్ రాజ్ యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేసినట్లు చొప్పరి ప్రశాంత్ ముదిరాజ్ తెలిపారు. అనంతరం వంశీ ముదిరాజ్ మాట్లాడుతూ ఈఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని, బీసీ బిడ్డ సుందర్ రాజ్‌యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలికి పంపించాలన్నారు. ఈకార్యక్రమంలో వంశీ, పవన్, అనిల్, మనోజ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై దశలవారి పోరాటం..

- ఆర్‌డీవో కార్యాలయం ఎదుట ధర్నా..
- వినతిపత్రం అందజేత..

నవతెలంగాణ-తొర్రూర్:

తొర్రూర్ ప్రాంతంలో సుదీర్ఘకాలంగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి పాలకుల నిర్లక్ష్యంపై దశల వారి పోరాటాలను ఉధృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్‌లోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌డీవోకు అందజేశారు. తొర్రూరు ప్రాంత సమస్యలపై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొల్లం అశోక్, సీపీఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిలు మాట్లాడుతూ తొర్రూర్‌లో మంజూరైన 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలోనే నిర్మించాలని, తొర్రూర్ పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు



జోలె పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని, రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటంతో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూర్‌లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్‌టీవో, ఫైర్ స్టేషన్, ఇరిగేషన్ ఆఫీస్‌తో పాటు మినీ స్టేడియం, బాలికల హైస్కూల్, పాలిటెక్నిక్ కాలేజీలు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు, రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీడిమాండ్లను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్, సీపీఐ తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి కిరణ్, వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయిమల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, వెంకట్‌రెడ్డి, యాకన్న, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్‌రెడ్డి, వెంకన్న, మహేందర్, మురళీ, సంతోష్, నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాకిరాల... రాజకీయాల్లో తిరుగులేని అల..

- దశాబ్దాలుగా ప్రజాసేవలోనే... పలువురి ఎమ్మెల్యేల గెలుపులో
- లీడర్‌గా గుర్తింపు
- రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరు
- 30 ఏళ్లలో మచ్చలేని పనితీరు
- కాకిరాల జన్మదినం సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం..

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్:

నమ్మిన సిద్ధాంతం... నమ్మి వచ్చిన ప్రజల కోసం విశ్వాసంతో పని చేసే తత్వం... దశాబ్దాలుగా ప్రజాసేవే తన ధ్యేయం.. ప్రజల పక్షానే తన పోరాటం.. ప్రజలు బాగుపడాలనేదే తన ఆరాటం.. అతను ఎవరి వెంట ఉంటే వారే శాసనసభ్యులుగా గెలవడం పరిపాటిగా మారింది.. ఆ గెలుపు మలుపును తిప్పడంలో ఆయనకు ఆయనే సాటి. వ్యూహరచనలో ఆయనకెవరు లేరు సాటి.

రాజకీయాల్లో తిరుగులేని అల.. అతడే మన కాకిరాల

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం సోమారం. గ్రామానికి చెందిన కాకిరాల రామారావు అనసూయ దంపతుల మూడవ సంతానం కాకిరాల హరి ప్రసాదరావు. రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టిస్తూ చరిష్మాగల నాయకుడిగా పేరు తెచ్చుకొని నియోజకవర్గంలోనే కీలక నాయకునిగా ఎదిగి అపరచాణిక్యుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్న పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావుపై ప్రత్యేక కథనం..

గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు సేవ చేస్తూ గ్రామంలోని చుట్టుపక్క గ్రామాలైన గుర్తూర్, జనస్తాన్‌పురం, కొండాపురం తదితర గ్రామాల్లో కాకిరాల హరిప్రసాదరావు అంటే తెలియని వారు ఉండరు..

సేవాగుణంలో మెండు..

గ్రామాలలో పెండ్లి కార్డు పట్టుకొని వచ్చిన



ప్రతి ఒక్కరికి క్వింటా బియ్యంతో పాటు మంగళ సూత్రాలు ఇవ్వడం అతని ప్రత్యేకత అలాగే గ్రామాల్లో చనిపోయిన ఇంటికి దశదినకర్మలకు ప్రతి కుటుంబానికి క్వింటా బియ్యం చొప్పున అందిస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్నారు. అలాగే వైద్య సేవల కోసం హైదరాబాద్ వెళ్లిన ప్రతి ఒక్కరికి తన ఇంటి వద్ద ఒక మనిషిని పెట్టి వారికి నిత్యం హైదరాబాద్‌లో ఆశ్రయం కల్పిస్తూ వారికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాల కోసం 20 ఇళ్లకు తన యొక్క భూమిలోనుండి ఎకరం 20 గుంటల భూమిలో 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి ఇచ్చారు. కొండాపురం ప్రభుత్వ పాఠశాలలో రూ.2 లక్షల విలువగల పాఠశాలను కట్టించి ఇవ్వడంతో విద్యార్థులకు బాసటగా నిలిచారు. సోమారం గ్రామంలో ప్రజల అవసరాల కోసం వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. తన జన్మదినం సందర్భంగా అమ్మాపురం, గుర్తూరు, సోమారం, కొండాపురం తదితర ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్ష సమాగ్రిని అందిస్తూ 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5000 నగదు బహుమతి అందిస్తామని ప్రకటించారు.

చేపట్టిన పదవులు..

రాజకీయాల్లో చెన్నూరు, పాలకుర్తి నియోజకవర్గాల్లో తన మద్దతు ఉన్న వారే ఎమ్మెల్యేలుగా గెలిపించుకోవడంలో తనదైన ముద్ర వేయడంతో పాటు తను ఏపార్టీ వైపు ఉంటే ఆ పార్టీ ఎమ్మెల్యేని గెలుస్తాడనే నానుడి నియోజకవర్గంలో నెలకొంది. అలాగే చెన్నూరు ఎమ్మెల్యేలు సుధాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావును వర్ధన్నపేట నియోజకవర్గ నల్లబెల్లి నుండి తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమంలో చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిపించి కృషి చేశాడు. అనంతరం తొర్రూర్ మార్కెట్ చైర్మన్‌గా పదవీ చేపట్టి మార్కెట్‌ను అభివృద్ధి చేశాడు. అలాగే విజయవాడ ఎయిర్ పోర్ట్ డైరెక్టర్‌గా పదవీ చేపట్టి అనంతరం రాజకీయాల్లో ఎర్రబల్లి దయాకర్‌రావును మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించడంలో కీలకపాత్ర వహించాడు. నేడు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఎన్నికల్లో కూడా రోల్ మోడల్ గా నిలిచాడు. 2020 సంవత్సరంలో తొర్రూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది అనంతరం వరంగల్ డీసీసీబీ డైరెక్టర్‌గా ఎన్నికై తొర్రూర్ ప్రాంత రైతులకు సేవలందిస్తున్నాడు.

చరిష్మా గల నాయకుడిగా గుర్తింపు

రాజకీయాల్లో. తనపై ఉన్న ప్రత్యేక గుర్తింపుతో నియోజకవర్గంలో చరిష్మా గల నాయకుడిగా ముద్ర వేసుకున్నారు. ఎన్నో ఒడిదుడుకులు. ఎదురైనా వెనక్కి తిరిగి చూసుకోలేదు. అందరినీ కలుపుకొని పోతూ ఇతర పార్టీలకు సైతం ఆదర్శంగా మారారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క నాయకునితో సత్సంబంధాలు ఏర్పరచుకొని ప్రజలకు ఆయనపై ఉన్న అభిమానాన్ని అర్థం చేసుకోవచ్చు. రాజకీయాల్లో అపర చాణిక్యుడిగా అయనకు పేరుంది...

తొర్రూర్ మండలంలో కాకిరాల హరిప్రసాదరావు అంటే ప్రత్యేకమైన పేరు, మంచి గుర్తింపు ఉంది. ప్రజల అభిమానం కోసం ఆయన పడే తాపత్రయం చెప్పలేనిది.. తను నమ్మిన అనుచరులు, కార్యకర్తలు, నాయకుల కోసం ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తిత్వం కాకిరాల హరి ప్రసాదరావు సొంతం. ఎవరైనా సరే ఢీ కొట్టగల మనోధైర్యం కేవలం ఆయనకే ఉందని కూడా చెప్పవచ్చు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా
- అధ్యక్షురాలు నూనావత్ రాధ

నవతెలంగాణ-గూడూరు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నునావత్ రాధ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాధ మాట్లాడారు. మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను తప్పక ప్రభుత్వం అమలు చేస్తుందని, మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముందుకు వెళ్తున్నామన్నారు. జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని గుర్తు చేశారు రెండవసారి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ, ఏఐసీసీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.





మహిళల్లో ప్రత్యేకంగా కాంగ్రెస్ పట్ల ఆకర్షితులుగా ఉన్నారని , సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా మహిళా కార్యకర్తలు ముందుండాలని అభిప్రాయపడ్డారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తప్పక కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. ఈసమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ నునావత్ రమేష్, బ్లాక్ ఉపాధ్యక్షులు పెసర శివ, మండల నాయకులు వెంకన్న స్థానిక నాయకులు పాల్గొన్నారు

మహిళా అధ్యక్షురాలు రాధకు ఘన సన్మానం

మహబూబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మండలంలోని రాములుతండాకు చెందిన నునవత్ రాధాను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. తొలిసారిగా గూడూరు మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ కార్యాలయంలోకి ఆహ్వానించి శాలువాతో సత్కరించి సీట్లను అందజేశారు ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ, మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, దామరవంచ గ్రామ పార్టీ అధ్యక్షురాలు భూక్య పద్మ, వాంకుడోతు బాలు, చాంద్ పాషా, గళ్ళ చంటిలు పాల్గొన్నారు.

ఆరు నెలల పాటు డోర్నకల్ రైల్వే గేట్ మీదుగా రాకపోకలు బంద్

- ఫ్లెక్సీ ఏర్పాటు..

నవతెలంగాణ-గార్ల:



మండల పరిధిలోని డోర్నకల్ రైల్వే గేట్ సమీపంలో సీతారామ ప్రాజెక్టు కాలువ పనులలో భాగంగా ఆరునెలల పాటు రాకపోకలు నిలిపివేస్తున్నట్లు రైల్వే అధికారులు శనివారం పేర్కొన్నారు. ఈ మేరకు 6 నెలల పాటు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ నిర్మాణ పనుల రీత్యా రాకపోకలు నిలిపివేస్తున్నట్లు, పనులు జరిగే ప్రాంతంలో అధికారులు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈప్రాంతం గుండా ప్రయాణించే ప్రయాణీకులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు కొనసాగించి, పనులు పూర్తి కావడానికి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, కస్తూరిభా గాంధీ పాఠశాలలను శనివారం జిల్లా విద్యాశాఖా అధికారి రవీందర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి మూడు, నాలుగు, ఐదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించి తెలుగు, ఇంగ్లీష్ , గణిత సబ్జెక్టులలో విద్యార్థుల స్థాయి సంతృప్తిగా ఉందని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం కోసం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వాలు కల్పించే సౌకర్యాల గురించి వివరించి, బడీడు పిల్లల్ని పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు ఇప్పటి నుండే ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో మంకిడి వీరభద్రరావు ఉన్నారు.

పెండింగ్‌లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ అవకాశం

- ఎల్‌ఆర్‌ఎస్ లబ్ధిదారులకు బంపర్ ఆఫర్..
- మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూర్

లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం అమలులో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇచ్చిందని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, మార్చి 31 లోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వారికి ఎల్‌ఆర్‌ఎస్‌లో రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుమతి లేని లేఔట్‌లోని ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లపై గతంలో ప్రభుత్వం నిషేధం వేధించిన విషయం తెలిసిందేనని దీంతో వాటిని కొనుగోలు చేసిన వారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్ లేకుండా పోయిందని, వారందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ ప్లాట్‌లకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. ప్లాట్లు రిజిస్టర్ అయి ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31లోగా స్పందిస్తే రుసుంలో రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజలు నాలుగేళ్లుగా ఎల్‌ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కల్పించిన ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించాలి

- ఎంఈవో బుచ్చయ్య

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్:



ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో బుచ్చయ్య అన్నారు. శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మపురం పదవ తరగతి పరీక్షల మౌళిక వస్తువులపై ప్రధానోపాధ్యాయులు టి.వెంకటేశ్వర్లుతో వివరాలు సేకరిస్తున్నారు. అమ్మపురం విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు అదేవిధంగా ఎక్కువ సంఖ్యలో 10 జీపీఏ సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాలకు అనుగుణంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సున్నిత పద్ధతిలో పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ నైపుణ్యంతో విజయం తథ్యం

- కరస్పాండెంట్, డోలి సత్యనారాయణ

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యార్థులు క్రమశిక్షణ, నైపుణ్యం పట్టుదలతో చదివి విజయం సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు నలంద జూనియర్ కళాశాల కరస్పా ండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. శనివారం మహబూ బాబాద్‌లో కళాశాలలో ప్రిన్సిపాల్ గట్ల శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వీడుకోలు సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. విద్యార్థులు నిరంతర శ్రమతో లక్ష్యసాధనలో ముందుకు సాగాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఉద్బోధించారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలు నెరవే ర్చాలని, విద్యార్థులు కష్టపడి విజయం సాధించాలని, లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ గట్ల శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఏర్పరచుకుంటే చిన్న లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న లక్ష్యసాధన కోసం ఇష్టపడి చదవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎంచుకున్న లక్ష్యసాధన కోసం ప్రణాళికతో క్రమశిక్షణతో చదివితే విజయం సాధించవచ్చని ఉద్బోధించారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డోలి సాధన, మాజీ కౌన్సిలర్ డోలి లింగుబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

విబూది బొట్టు పెట్టు.. బురిడి కొట్టి..!

- బాబా వేషధారణలో.. నగలు, నగదు చోరీ

నవతెలంగాణ-పెద్దవంగర:



బాగు చేస్తామని విబూది బొట్టు పెట్టి, బురిడి కొట్టిన ఘటన మండలంలో ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది. బాబా వేషధా రణలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఓ మహిళకు మత్తు మందు ఇచ్చి శుక్రవారం బంగారం, నగదు చోరీకి పాల్పడ్డారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉప్పెరగూడెం గ్రామానికి చెందిన గంగాదరి శోభ తన పిల్లలతో కలిసి గతకొంత కాలంగా తల్లిగారి ఇంటి వద్దే ఉంటుంది. శుక్రవారం ఆమె ఇంట్లో ఒంటరిగా సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బాబా వేషధారణలో జాతకం చెప్పుతామని వచ్చారు. మాయమాటలు చెప్పి, బొట్టు పెట్టి, విభూది ఆమెపై చల్లడంతో సదరు మహిళ అపస్మారక స్థితికి వెళ్లింది. ఆమె ఒంటిపై ఉన్న మాటీలు, చెవి కమ్మలతో పాటు, ఇంటిలోని నగదు దోచుకెళ్లినట్లు తెలిపారు. శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

మద్దులపల్లి చిరుతల రామాయణం

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా గ్రామస్తులు చిరుతల రామాయణం నాటకాన్ని ప్రదర్శించారు. పురాణ కథల నాటకాలు, ప్రదర్శనలు అంతరించిపోతున్న తరుణంలో పల్లె వాతావరణంలో చిరుతల రామాయణ ఘట్టంలోని పాత్రలకు తగిన వేషధారణ చేసుకొని ప్రదర్శన నిర్వహించారు. శనివారం లంకలో రామలక్ష్మణులు, రావణాసురుడు సీతను తీసుకెళ్లిన ఘటన, అగ్ని పరీక్ష తదితర ఘట్టాలను నిర్వహించారు. ఈ సన్నివేశాన్ని చూడడానికి అన్నారం మాజీ ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్య మాజీ ఎంపీపీ గురుశింగ బాపు మదనపల మాజీ సర్పంచి సునీత సురేందర్ బాపురెడ్డి చుట్టుపక్కల గ్రామాలు వారు మద్దులపల్లికి వచ్చి తిలకించారు. రామాయణం పాత్రలను పవిత్రంగా వేషం వేసి భక్తిశ్రద్ధలతో రాములవారిని కొలిచి విశేష పూజలు నిర్వహించారు.

ఉపన్యాస పోటీల్లో స్వాతిక్‌కు ప్రోత్సాహక బహుమతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో ఉన్న మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు లావణ్య-రవికుమార్ కుమారుడు ఇందారపు సాత్విక్ ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సొసైటీ నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో పాల్గొని ప్రోత్సాహక బహుమతి రూ.10వేలు నగదును అందుకున్నట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ బహుమతి అందుకోవడంపై పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇదే విద్యార్థి రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలో పాల్గొని తృతీయ బహుమతిని సాధించినట్టు తెలిపారు.



జన ప్రసాద్ ఆరోపణలు అవాస్తవాలు

- సీఎం పిఎఫ్ నిధుల కుంభకోణంపై సిబిఐ విచారణతో దోషుల గుట్టురట్టు చేస్తాం....

- బీఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ఐఎన్‌టియుసి నాయకులు జనక్‌ప్రసాద్ ఆరోపణలు అవాస్తవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో బ్రాంచి ఉపాధ్యక్షులు వి. సుజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రమాకాంత్ ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం పిఎఫ్ నిధుల దుర్వినియోగంపై బిఎంఎస్ పోరాటం చేస్తున్నదని, సీఎం పిఎఫ్ నిధుల నుంచి రూ.727 కోట్లు డిహెచ్‌ఎఫ్‌ఎల్ (దివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)లో కుంభకోణంపై బిఎమ్ఎస్ జాతీయ నాయకులు లక్ష్మారెడ్డి నాయకత్వంలో తాను హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. కోల్ సెక్రటరీ, సీఎం పీఎఫ్ కమిషనర్, ఎస్బీఐ ఫండ్ మేనేజ్మెంట్, సీబీఐకు నోటీసులు పంపించడంలో బిఎమ్ఎస్ కీలక భూమిక పోషించిందన్నారు. ఈ కుంభకోణంలో రాబర్ట్ వాద్రా లేక ఇతరులు ఉన్నారా? లేదా? ఇతర బినామీలు ఉన్నారా? సిబిఐ విచారణ జరిపించి అసలు దోషులను బయటకు తీయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేసినట్లు వివరించారు. వ్యక్తిగత ఆరోపణలు చేయడం బిఎంఎస్ విధానం కాదని, ఆధారాలతో మాత్రమే పోరాటం చేస్తుందని అన్నారు. పెన్షన్ మొత్తంలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి, రాబోయే కమిటీ సమావేశంలో ప్రత్యేక ఆర్థిక నిపుణులను చేర్చడం ఆ సమావేశంలో నిర్ధారించబడిందని, పెన్షన్/పిఎఫ్ కేసుల పరిష్కారానికి కాలపరిమితిని నిర్ణయించడం ద్వారా, సిఎంపిఎఫ్ ఇన్స్టిట్యూట్ అనవసరంగా పెండింగ్‌లో ఉంచిన కేసులపై సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సంస్థను డిమాండ్ చేసినట్లు, సవరించిన పెన్షన్ కేసులను పే అగ్రిమెంట్ 11 ప్రకారం త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారనీ, ఆ సమావేశంలో బిఎం ఎస్ సిఎంపిఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి , ఆశిషమూర్తి పాల్గొన్నారని వివరించారు.ఈ సమావేశంలో రాసకట్ల నర్సింగరావు బ్రాంచి కార్యదర్శి, పంద్రాల మల్లేష్ ,తాండ్ర మొగిలి, కే.భాస్కర్, అన్నం శ్రీనివాస్, సాగర్, సదానందం పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాల దరఖాస్తుకు ఆహ్వానం

డివిజనల్ మేనేజర్ రవితేజ

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

సిఎస్‌సి హెల్త్ కేర్ వెల్ నెస్ సర్వీసెస్ సంస్థలో ల్యాబ్ టెక్నీషియన్స్ (ఫ్లెబోటమిస్ట్) ఉద్యోగాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల నుండి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు శనివారం సిఎస్సి హెల్త్ కేర్ హనుమకొండ, భూపాలపల్లి జిల్లాల డివిజనల్ మేనేజర్ రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డ్‌లో రిజిస్టర్ అయిన కార్మికులకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ఎంఎల్‌టి, డిఎంఎల్‌టి, జిఎన్‌ఎమ్‌ఏ, ఏఎన్‌ఎం డిగ్రీ కోర్స్ చేసిన వారు అర్హులు అని తెలిపారు. ఈనెల 23నకాజీపేట పిఎఫ్ ఆఫీస్ రోడ్‌లోని రివవైల్ చర్చ్ పక్కన గల సిఎస్సి హెల్త్ కేర్ బిల్డింగ్‌లో అర్హులైన అభ్యర్థులందరికీ ముఖాముఖి పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ముఖాముఖి పరీక్షలకు హాజరయ్యేవారు తమతో పాటు ఒరిజినల్ స్టడీ సర్టిఫికేట్ బ్యాంక్ పాసుబుక్,పాన్ కార్డ్,మూడు పాస్ ఫొటోస్ తీసుకొని రావాలని సూచించారు.ఉదయం 10:00 నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు అభ్యర్థులందరూ హాజరుకావాలని.మిగతా వివరాల కోసం డివిజనల్ మేనేజర్, హెచ్ ఆర్99491 68494, 9949221105ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

శివ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈ నెల 26నుండి 28వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి గణపురంలోని దేవాలయాలు మండల అధికారులకు ఆహ్వాన పత్రికలను శనివారం అందజేశారు. మండల కేంద్రంలోని గ్రామదేవతలు, పోచమ్మతల్లి, శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం, దక్షిణముఖ ఆంజనేయస్వామి, సాయిబాబా దేవాలయాల్లో వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, వేణుగోపాలచార్యులకు ఎస్ఐ రేఖ అశోక్, ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అల్లూరి అనూష, విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణలతో పాటు గణపురం పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్‌లకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ, ఆహ్వాన పత్రికలను అందజేశారు.

హరిక్రిష్ణ, సాయన్నలను మెజార్టీగెలిపించాలి

బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

నిరుద్యోగుల కోసం పోరాటం చేసి బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన మెదక్, అదిలాబాద్, నిజామబాద్ కరీంనగర్ జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణగౌడ్, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యటకారి సాయన్న ముదిరాజ్‌లను పట్టభద్రుల ఓటర్లు, టీచర్స్ ఓటర్లు మొదటి ప్రాధన్యత ఓటువేసి గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్‌యాదవ్ కోరారు.ఈ సందర్భంగా శనివారం ప్రచారంలో భాగంగా మాట్లాడారు నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, పేదవర్గల నుండి ఎదిగిన విద్యావంతుడు, మేధావి,బహుజన బిడ్డ,తన 19ఏండ్ల అసిస్టెంట్ ప్రొపెసర్ ఉద్యోగాన్ని వదలి నిద్యోగులగొంతు, శాసన మండలిలో బలంగా వినిపిస్తాడన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసి నిరుద్యోగుల సమస్యలు పరిస్కారంతో పాటు రాష్ట్రంలో ప్రభుత్వం మెరుగైన విద్యావిధానం కోసం,బడ్జెట్ కేటాయించేలా శాసనమండలిలో గళం వినిపించేందుకు నిరుద్యోగుల పక్షాన అండగా పోరాటం చేయడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలోఉన్న ప్రసన్నహరికృష్ణ మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. క్రార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, ప్రధానకార్యదర్శి సాతురి అనిల్,కార్యదర్శి సిలుముల కుమార్, కాల్వశ్రీరాంపుర్ మండల నాయకులు ఏడెల్లి అశోక్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్,కాంపెల్లి రమేష్,చికాటి తిరుపతి, క్యాదసి రమేష్ పాల్గోన్నారు.

నూతన దంపతులకు 'పుట్ట' ఆశీర్వాదం

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం రాకెష్‌యాదవ్-ప్రత్యూష నూతన దంపతుల వివాహం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వివాహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్..చికెన్ సేల్స్ డమాల్..!

ఇబ్బందుల్లో సెంటర్ నిర్వాహకులు

అమ్మకాలు తగ్గినా..చికెన్ తగ్గని ధర

తినేందుకు ముందుకు రాని ప్రజలు

ఆదివారమైనా చికెను దూరందూరం



నవతెలంగాణ-మల్హర్‌రావు

బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్ మండల వ్యాప్తంగా చికెన్ అమ్మకాలు భారీగా తగ్గాయి. చికెన్ సెంటర్లు గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాపిస్తోందని, చికెన్ తినొద్దని ఇటీవల ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు, కొన్ని జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో మండలంలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువగా ఉడికించిన చికెన్ తింటే వైరస్ ఉండదని అధికారులు చెబుతున్నా వైరస్ వ్యాపిస్తోందని సోషల్ మీడియాలో ఎక్కువ వైరల్ కావడంతో ప్రజలెవరూ ముందుకు రావడం లేదు. మరోవైపు చికెన్ అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గడం లేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతి చికెన్ సెంటర్‌లో సగానికి పైగా విక్రయాలు తగ్గిపోయాయి.

అసలే పెండిండ్ల సీజన్..

ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం మంచి రోజులు కావడంతో రెండునెలల పాటు శుభకార్యాలు అధికంగా ఉన్నాయి. శుభకార్యాల్లో చికెన్ తప్పనిసరి. ఈ క్రమంలో బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్‌తో వివాహాల్లో చికెన్ వడ్డించాలా..? వద్ద సంశయంలో ప్రజలు ఉన్నారు. చాలా మంది చికెన్ తినాలంటే జంకుతుండటంతో మటన్, ఫిష్, ఎగ్స్ పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. చికెను కొంత తక్కువ ధర ఉండటంతో చాలామంది దీనివైపే దృష్టి సారిస్తుంటారు. ప్రభుత్వ హాస్టళ్లు, వైద్య కళాశాల హాస్టళ్లలో చికెన్ నిలిపి వేస్తున్నారు. మటన్, చేపలకు రేటు ఎక్కువగా ఉండటంతో అది కూడా పెట్టలేని పరిస్థితి నెలకొంది.

తగ్గని రేటు..

చికెన్ విక్రయాలు పడిపోయినా ధరలు మాత్రం తగ్గడం లేదు. చికెన్ రేటు కిలోకు రూ.200కిలో పలుకుతోంది. మరికొందరు కిలోకు రూ.180 నుంచి రూ.160 వరకు విక్రయిస్తున్నారు. మరిన్ని రోజులు బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్ ఉండే అవకాశం ఉండటంతో చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చికెన్ కాకుండా గుడ్ల విక్రయాలు కూడా సగానికి పడిపోయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. మండలంలో ఇప్పటి వరకు ఎక్కడ బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ అధికారులు పేర్కొంటున్నా ప్రజల్లో మాత్రం భయాందోళనలు నెలకొన్నాయి. ఒకవైపు పశువై ద్యాధికారులు పౌల్ట్రీలపై దృష్టి పెట్టామని, అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటున్నారు. కానీ ప్రజల్లో మాత్రం భయాందోళనలు పోవడం లేదు. దుకాణాల అద్దె, వర్కర్స్ జీతాలు, విద్యుత్ బిల్స్, కోళ్ల క్రయవిక్రయాల్లో పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందులకు గురవుతున్నారు. మళ్లీ ఎప్పుడు పుంజుకుంటాయో తెలియని పరిస్థితి నెల కొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కంపెనీల వద్ద కోళ్లను కొనుగోలు చేయకుండా ఉన్న కోళ్లను విక్రయించేలా చికెన్ సెంటర్ల నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ కంపెనీల వద్ద నుంచి కోళ్లను కొనుగోలు చేసినా సేల్స్ లేకపోవడంతో అధిక నష్టం వచ్చే అవకాశం ఉండటంతో చికెన్ సెంటర్ల నిర్వాహకులు భయాందోళన చెందుతున్నారు.

ప్రతిపక్షాలపై బురదజల్లడం సిగ్గుచేటు

రాజలింగమూర్తి హత్యపై వెంటనే విచారణ వేగవంతం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి

నవతెలంగాణ-గణపురం



అధికారంలో ఉండి బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొలాసాని లక్ష్మీనరసింహారావు అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల కుయుక్తులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటున్నారని, హత్యతో సంబంధంలేని వ్యక్తులను అపాదించేలా కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్యకు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలీసులు చెప్పున్నప్పటికీ, కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదన్నారు.మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై ఇంకొకసారి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ పై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకొని, ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, కార్యదర్శి పేరాల దేవేందర్ రావు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, సీనియర్ నాయకులు జానయ్య, బొట్ల స్వామి, మార్త సుధాకర్, గాజర్ల రాజు,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గంధం సుధాకర్, ధర్మరావుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్, ఓదెలు సాయి, చక్రి, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

బోర్, మోటార్‌కు మరమ్మతలు చేయాలి

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు చిరంజీవి

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల అన్నారం గ్రామంలో గత చాలా రోజుల నుండి బోర్‌లోని మోటార్ మరమ్మతుకు గురై నీరు రాక గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారనితెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు చిరంజీవి ఆరోపించారు. మోటర్ మరమ్మత్తులు చేసి తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. శనివారం అన్నారం గ్రామస్తులతో కలిసి బోర్ వద్దకు వెళ్లి తాగునీటి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని తాగునీటి బోర్‌లోని మోటర్ పాడైపోయి ఐదు నెలలు కావస్తున్నా ప్రజలు ఐదు నెలలుగా మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్న నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుతలు పంట పొలాల్లోని బోర్ల దగ్గర నుండి నీటిని తెచ్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందస్తు నుండే తాగునీటి సమస్య గ్రామాల్లో ఉండకుండా అన్ని చర్యలు చేపట్టాలని చెబుతున్నప్పటికీ, అధికారులు దాన్ని సక్రమంగా నిర్వర్తించడం లేదని చిరంజీవి ఆరోపించారు. వేసవిలో తాగునీటి కోసం మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఉతుత్త మీటింగ్లు పెట్టి, నీటి సమస్యలను ఐదు నెలల నుండి పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఎండాకాలం ప్రారంభంలోనే ఎండలు విపరీతంగా కొడుతున్నాయని, నీరు భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, కాబట్టి మంచినీటి కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కలెక్టర్, ఐటిడిఏపిఓ గారులు స్పందించి అన్నారం గ్రామానికి తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో చల్ల రమేష్, చల్ల సమ్మయ్య, చల్ల నర్సయ్య,గడ్డం నరసింహులు, గొల్లం మల్లేష్ మూర్తి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కానికి పోరాటాలకు సిద్ధం కావాలి

ఈ నెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలి

టిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్

నవతెలంగాణ-ములుగు



జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలనీ, ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలనీ టిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ పిలుపునిచారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో పిట్టల మధుసూదన్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పాత్రికేయులు పనిచేస్తూ దారిద్ర రేఖకు దిగువన కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ, ప్రజా సమస్యలను ప్రభుత్వ దష్టికి తీసుకురావడంలోనూ జర్నలిస్టులదే కీలక పాత్ర అని అన్నారు. ప్రజాసేవలో ఎందరో పాత్రికేయులు సంవత్సరాల తరబడి సేవలు అందిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమౌత˜మవుతు న్నారని అన్నారు. సామాజికంగా నేడు రాజకీయ పార్టీలు, గుత్తేదారులు, చాలా ఇస్తున్న ఆధిపత్యంలో ఎందరో వర్కింగ్ జర్నలిస్టులు మతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. వయసు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటు న్నారని పరిష్కారం కోసం ప్రభుత్వాల సాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులకు వ్యవస్థలో రక్షణ కరువైందని అన్నారు. హెల్త్ కార్డులు అక్కడేషన్ కార్డులు వెంటనే అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదు పాయాలు కల్పించాలన్నారు. నిరసన కార్యక్ర మానికి పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఏటూరునాగరంలో ఫాస్టాగ్ చెక్ పోస్ట్

ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు

కార్ల ఓనర్లు వివరాలు తెలపాలి

నవతెలంగాణ-ఏటూర్ నాగారం ఐటిడిఏ

అటవీ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఫారెస్ట్‌రేంజ్ కార్యాలయానికి ఎదురుగా ఫాస్టాగ్ చెక్పోస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అటవీ శాఖ రేంజ్ అధికారి అబ్దుల్ రహమాన్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన నాలుగు చక్రాల వాహనాలు కార్లు టాటా మ్యాజిక్ వాహనాలు జీపులు ఇలా వాహనాలను గల యజమానులు వారి వాహనాల వివరాలను ఫారెస్ట్ రేంజ్ అధికారి కార్యాలయంలో తెలపాలని సూచించారు. వారికి ఫాస్టాగ్ నుండి మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు, వాహన యజమానులు అందరూ విధిగా వారి వాహనాల వివరాలను తెలుపాలని రేంజ్ అధికారి కోరారు.

మృతుని కుటుంబానికి నాగజ్యోతి పరామర్శ

50కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని కొడిశేల గ్రామానికి చెందిన పిడబోయిన లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి సందర్శించి ఓదార్చి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం దశదిన కర్మకు వారి కుటుంబానికి 50 కేజీల ఫైన్ రైస్ (సన్న బియ్యం) అందజేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ లక్ష్మయ్య కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు లక్ష్మయ్య కుమారులు సతీష్, వెంకన్న, వారి కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండగుల మల్లయ్య, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు, నాయకులు యాప నారాయణ, చేల లక్ష్మి, మంకిడి లక్ష్మి పిడబోయిన సుగుణ, నాలి కాంతారావు, ఇర్ప విజయ, నాలి రమేష్, చింత సమ్మక్క, పాయం నర్సింగారావు, ఊకే రమేష్, చెన్నూరి వెంకన్న, పాయం లక్ష్మీనారాయణ, బంధుమిత్రులు, పాల్గొన్నారు.

24నుంచి మహా శివరాత్రి వాలీబాల్ క్రీడలు

నవతెలంగాణ-తాడ్వాయి

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని పంభాపూర్ గ్రామంలో ఈ నెల ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయి గూడెం, వాజేడు, గోవిందరావుపేట, గుండాల, పినపాక, కరకగూడెం మొదలగు 9మండలాలలో వాలీబాల్ క్రీడలు, జైకొమరం భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు బంగారి నర్సింగ రావు, చిట్టిబాబు, సాయి కుమార్, కిరణ్ తెలిపారు. ప్రథమ బహుమతి 15016 షీల్డ్, ద్వితీయ బహుమతి 10016 షీల్డ్, తృతీయ బహుమతి 5016 షీల్డ్‌లు విజేతలైన క్రీడాకారులకు అందించనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.400 చెల్లించాలన్నారు. గ్రామానికి చెందిన అన్ని టీములు ఒకేసారి ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. ఆధార్ కార్డు తప్పనిసరి అని, తుది నిర్ణయం రెఫరీ మరియు నిర్వాహకులదే అన్నారు. గెలిచిన క్రీడాకారులకు బాలు, నెట్టు ఇవ్వబడదు అన్నారు. ఆసక్తిగల యువకులు ఎంట్రీ ఫీజు చెల్లించి క్రీడల్లో పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-కాళేశ్వరం



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకారి రమ్యారాజబాబు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్ర˜మంలో మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్‌శర్మ, యువజన కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్‌కుమార్, యూత్ అధ్యక్షులు నిట్టూరి నగేష్, సీనియర్ నాయకులు సీతయ్య, మహిళా నాయకురాలు కళావతి, మైనార్టీ నాయకులు జానీ, ఫారిది, పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా బీఆర్ఎస్ : పుట్ట మధు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. శనివారం మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో దుద్దిళ్ల పోసక్క,బోడ సమ్మక్క కుటుంబాలకు, మహాముత్తారం మండలంలోని సింగారం అనారోగ్యంతో బాధపడుతున్న బొబ్బిలి మొగిలిని,బోర్లగూడెం గ్రామంలో అజ్మీరా సువాలిని, స్తంభంపల్లి గ్రామంలో ఎర్రమ్మమంగమ్మ మతుల కుటుంబాలను పరమర్శించి ఓదార్చారు.అధైర్య బిఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ద్వారకపేట గ్రామంలోని నిరుపేద దళిత కు టుంబానికి చెందిన అంతడుపుల లాస్య (11), సింధు (13) వీరి తల్లి చిన్నతనంలోనే మృతి చెందింది. తండ్రి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మెన్ అయిలి మారుతి శనివారం ద్వారకపేటకు వెళ్లి పిల్లల పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారికి ఆర్థికసాయం అందజేశారు. వారు ఇండటానికి ఇల్లు కూడా సరిగా లేకపోవడంతో ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

విజ్ఞాన విహార యాత్రకి వెళ్లిన 'బ్రిలియంట్ ' విద్యార్థులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో ఉన్న బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్రకి వెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు చారిత్రక భద్రకాళి ఆలయం, ఖిలా వరంగల్ చరిత్ర, సంస్కృతీ, అభ్యాసం సంపూర్ణ సమ్మేళనాన్ని తరగతి గదికి మించి అన్వేషించారాని పాఠశాల కరస్పాండెంట్ వాల శశిధర్‌రావు తెలిపారు. అనంతరం వాటిని వివరిస్తూ చారిత్రక అంశాలు, సైన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మట్లాడుతూ విజ్ఞాన విహార యాత్రల వల్ల విద్యార్థుల్లో మానసికోల్లాసం, శాస్త్రీయ విజ్ఞానం పెంపొందుతాయన్నారు. విజ్ఞాన విహార యాత్రలోఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చల్లగరిగ గ్రామనికి చెందిన దూదిపాల రాజి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మర ణించగా ఆయన చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఆయన వెంట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామెర రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు నీలి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వూట్కూరి నరేందర్‌రెడ్డికి మద్దతుగా బోర్లగూడెం జెడ్పిఎస్ఎస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి లింగమళ్ల సహకార బ్యాంకు మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు నవరామ్ నాయక్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు, నూకల రవి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాటి లచ్చయ్య గౌడ్, ఓలపు శంకరయ్య, సుదాటి సుగుణాకర్ రావు, బిలుగు తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com

మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ-తొర్రూరు



మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతుందని తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి చొరవ చూపాలని పోలీసు సిబ్బందిని కోరారు. ఆయా కేసులలో ఇరువర్గాలను రాజీ మార్గాలను కక్షిదారులకు వివరించి పరిష్కార దిశగా చొరవ చూపాలన్నారు. కోర్టు పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పోలీసులు వివిధ బృందాలను ఏర్పాటు చేసి కేసులను పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ కె.కృష్ణకిషోర్, సీఐ గణేష్, మరిపెడ సీఐ రాజకుమార్, ఎస్సైలు, ఎక్సైజ్ ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



సబ్ జైలుకు పుస్తకాల వితరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సబ్ జైల్ గ్రంథాలయానికి మహనీయుల జీవిత చరిత్ర, వ్యక్తిత్వ వికాసం కలిగించే పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జైలర్ మల్లెల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ చక్కటి కార్యక్రమాన్ని తీసుకున్నందుకు అభినందనలు తెలియజేస్తూ మునుమందు మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి సమాజాభివద్ధికి తోడ్పడాలని కోరారు. పుస్తక పఠనం వలన ప్రతి మనిషిలో మార్పు వస్తుందని తెలియజేసారు. ఈకార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పుస్తకాలకు ఆర్థిక సహకారం అందించిన గౌరవ సలహాదారులు మైస శ్రీనివాసులు, ప్రముఖ సామాజిక, బీసీ రాష్ట్ర నాయకులు శంతన్ రామరాజు, మొగిలి శ్రీనివాస్‌రెడ్డి, వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు, న్యాయవాది మామిడాల సత్యనారాయణ, మోక్షగుండం విశ్వేశరయ్య గ్రాధాలయం చైర్మన్‌లు షేక్ జానీ, సబ్ కౌన్సిలర్ బొడ్డుపల్లి, సోమరాపు వీరస్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు బొడ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సాంబశివరావు జయంతి వేడుకలు

బీసీ మేనిఫెస్టో పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



మన ఓటు మనకే బీసీలు సగం బీసీలకు సగం వాటా దక్కినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శనివారం బీసీల దళపతి డాక్టర్ సాంబశివరావు 78వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించి, వారి చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో బీసీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ మాట్లాడుతూ మన ఓటు మనకే, బీసీలు సగం బీసీలకు సగం వాటా రాజ్యాంగబద్ధంగా దక్కినప్పుడే వారి ఆత్మ శాంతిస్తుందని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పట్టబద్రుల, టీచర్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ, మున్సిపాలిటి, కార్పొరేషన్ ఎన్నికల్లో నిలబడ్డ బీసీ నాయకులకే ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా బీసీ మ్యానిఫెస్టో పుస్తకాన్ని ముద్రణ వేయించిన సీనియర్ న్యాయవాది కొండపత్తుల యాదగిరిని బీసీ నాయకులు ఘనంగా సన్మానించిన అనంతరం, అతిధులు బీసీ మేనిఫెస్టో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రామరాజు, పద్మశాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్న, సీనియర్ జర్నలిస్టు కన్నా అశోక్‌బాబు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సోమారపు వీరస్వామి, సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు, వడ్డెర సంఘం, కాముని సత్యనారాయణ ముదిరాజ్, గునిగంటి వెంకటేశ్వర్లు గౌడ్, కొండి సాయికిరణ్ పద్మశాలి, జక్క శాంతన్ మున్నూరు కాపులతోపాటు కళాబృందం నాయకులు చిన్నా, మాలోతు సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలింగ్ వాహనం ఢీ.. వృద్ధునికి గాయాలు

నవతెలంగాణ-తొర్రూర్

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో దుబ్బతండా సమీపాన చీకటాయపాలెం సెంటర్‌లో రాయపర్తి మండల కేంద్రానికి చెందిన పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొని వృద్ధునికి గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తి చీకటాయపాలెం గ్రామానికి చెందిన బద్ది నాగయ్య (60) గా తెలుస్తుంది. గాయపడిన వ్యక్తిని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గూడూరు ఏజెన్సీ షెడ్యూల్ గ్రామమే: తుడుందెబ్బ

నవతెలంగాణ-గూడూరు



గూడూరు ఏజెన్సీ షెడ్యూల్ గ్రామమేనని, న్యాయ పోరాటానికి మేము సిద్ధమని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వర్ దొర లు అన్నారు. శనివారం మండలంలోని కొమరం భీం కమ్యూనిటీ హాల్‌లో తుడుందెబ్బ మండల అధ్యక్షులు లింగాల కిరణ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈసమావేశానికి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గూడూరు మండలంలోని అక్రమ వలస దారులను ఏజెన్సీ నుండి తరలించాలని, భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ 1/59, 1/70 చట్టాలకు ఆర్టికల్ 19(5)కి విరుద్ధంగా షెడ్యూల్ ఏజెన్సీ గ్రామమైనటువంటి గూడూరులోని అక్రమ కట్టడాలు నిర్మించి బహుల అంతస్తులు నిర్మాణం చేస్తున్నటువంటి నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలని, ఏజెన్సీ షెడ్యూల్ గ్రామమై నటువంటి గూడూరులోని అక్రమ చొరబాటుదారు గిరిజనే తరులను అనుమతులు లేని అక్రమ వ్యాపారులను గుర్తించి, వారి రేషన్ కార్డు, ఓటర్ కార్డు ఆధార్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు పడగ మంగయ్య దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దారం సాంబయ్య, దొర పటేల్ గూడూరు మండల అధ్యక్షులు కొట్టం వజ్జయ్య, మండల కార్యదర్శి ఈసం మల్లికార్జున్‌లు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

- బండారు నరేందర్, ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించగా, కార్యక్రమానికి, జడ్జీలుగా దుర్గాప్రసాద్ పీజీటీమోడల్ స్కూల్, డాక్టర్ తండా హరీష్ జడ్పీహెచ్‌ఎస్ ఆలేరు, కళ్లెం వీరారెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవహరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది, ఉన్నతమైనదని కొనియాడారు. భావితరాలను తీర్చిదిద్ది ఆదర్శవంతమైన సమాజంలో నిర్మించడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనదన్నారు. కాగా దేశ భవిష్యత్తు తరగతి గది లోనే నిర్మించబడుతుందని డాక్టర్ కొఠారి చెప్పినట్లు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర అమోఘమైనదన్నారు. ఉపాధ్యాయులు చెప్పినట్లు నడుచుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన కడారి తేజస్విని, డీఈవోగా మూడు నరసింహ, ఎంఈఓగా వంశీ, ఉపాధ్యాయులుగా తెలుగు బోధనలో ఎల్.రాకేష్, హిందీలో ఎ.అక్షిత, ఆంగ్లంలో వి.మధుప్రియ, గణితంలో జి.శివాని, భౌతిక రసాయన శాస్త్రంలో వై. వెన్నెల, జీవశాస్త్రంలో టి. కార్తీక్, సాంఘిక శాస్త్రంలో బి.నందిని బహుమతులు గెలుపొందగా, ఫిజికల్ డైరెక్టర్లుగా డి.రామ్ చరణ్‌లు బహుమతులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఏకాంబరం, నాగేందర్, మహంకాళి ఏకాంబరం, రాగి భిక్షపతి, వి.రాజేంద్రచారి, కె.రాములు, మార్గం శ్రీనివాస్, కె.పార్వతి, వి.రాము, ఎండీ.జుబేర్ అలీ, బాల షౌరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, సీఆర్‌పీ ఉదయ్, ఎ.సునీల్, ఎస్.రాధ, ఆఫీస్ సబార్డినేట్, యూ.నవీన్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ అందజేత

నవతెలంగాణ-గార్ల:

మండలం లోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు వడ్లమూడి దుర్గా ప్రసాద్ యూత్ అధ్వర్యంలో శనివారం వాలీబాల్ కిట్‌ను యూత్ నాయకులు అందజేశారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ పాషా, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య బాబులాల్ చేతుల మీదుగా అందజేసి మాట్లాడారు. విద్యార్థినిలు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కె.ఉపేందర్‌రెడ్డి, సామాజిక ఉద్యమకారుడు శాంతికుమార్, మండల నాయకులు బి.శ్రీకాంత్, టి.తరుణ్, పాఠశాల ప్రత్యేక అధికారిణి ఉషారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

స్నేహితుని కుటుంబానికి చేయూత

- రూ.10 వేలు ఆర్థికసాయం అందజేత
- రూ.6వేల ఫీజు రాయితీ ఇచ్చిన స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



చిన్ననాటి స్నేహితుడు గుండె పోటుతో అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి శనివారం రూ.10వేలను తమ వంతు సాయంగా బాల్యమిత్రులు అందించారు. కేసముద్రం మండలం ధన్నసరికి చెందిన గోపాల వెంకటరెడ్డి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్‌లో వెంకటరెడ్డి 1994-95 పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు కలిసి ఆయనకు సాయం అందించేందుకు విరాళాలు సేకరించారు. కొద్ది నెలల క్రితం వెంకటరెడ్డి వైద్య చికిత్స కోసం రూ.41వేలు ఇచ్చారు. ఆ తర్వాత గుండెపోటుతో వెంకటరెడ్డి మృతి చెందాడు. వెంకటరెడ్డి కుమారుడు త్రివిక్ రెడ్డి కేసముద్రం విలేజ్ శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ఐదో తరగతి చదువుతుండగా స్కూలు ఫీజు రూ.16వేలు చెల్లించాల్సి ఉంది. 1994-95 బ్యాచ్ వెంకటరెడ్డి మృతి చెందిన విషయాన్ని కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కరస్పాండెంట్ మానవతా ధృక్పథంతో స్పందించి స్కూల్ ఫీజులో రూ.6వేలు మినహాయించారు. మిగిలిన రూ.10వేల ఫీజును 1994-95 బ్యాచ్ స్నేహితులు కరస్పాండెంట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ బాల్య మిత్రుడి కోసం పదో తరగతి బ్యాచ్ స్నేహితులంతా చేయూతనివ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న వారే నిజమైన స్నేహితులన్నారు. ఈకార్యక్రమంలో 1994-95వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్, చిట్యాల వీరన్న, కొండబోయిన శ్రీనివాస్, యాసారపు సతీష్, దేశబోయిన సుధాకర్ పాల్గొన్నారు.

సంపూర్ణ సురక్ష కేంద్రం అధ్వర్యంలో.. మెగా హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలో నామాలపాడులో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపులో దాదాపు 284 మంది ఓపి ద్వారా పాల్గొన్నారని, ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి, ముక్కు, గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేశామన్నారు. అదేవిధంగా శ్రీ సత్య లయన్స్ హాస్పిటల్స్ సహాయ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని, రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి సంబంధించిన తెమడ పరీక్ష తీసుకున్నామన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించామన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వీ, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్‌టీఈపీ కో-ఆర్డినేటర్ నీలిమ, శ్వేత, అశోక్, సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్, ఎన్‌టీ.రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్, సూపర్‌వైజర్ కృష్ణ చైతన్య, దిశ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

8
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు షూస్, సాక్సులు పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు షూస్, సాక్సులు ఉచితంగా సొంత నిధులను వెచ్చించి నెక్కొండ పట్టణవాసి, దాత చల్ల రఘోత్తంరెడ్డి పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు సౌకర్యాలను రఘోత్తంరెడ్డి కల్పించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మిగతా వారికి స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఖర్చు పెట్టడం సహజంగా కొంతమందికే సాధ్యమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రంగారావు, గోరంట్ల వెంకటనారాయణ, నేతుల సారంగపాణి పొట్లపల్లి వీరస్వామి, తాళ్లపల్లి భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు భిక్షపతి, భారతి, ఐలయ్య పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

● ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా డీఈవోగా, ఆర్జేడీగా, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కటి ప్రదర్శన చేశారు. డీఈవోగా మాడుగుల అభిరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మాలోతు యాకూబ్, ఆర్జేడీ గా టి.ఆశ్రిత ఉపాధ్యాయునిఉపాధ్యాయులుగా చరణ్ తేజ్, రాజేశ్వర్, ధనుష, హిమాంషూ, ఎల్. వెంకన్న, మూడు అఖిల్, బానోతు ఉదయశ్రీ, బి.దివ్య, బి.బాబు, మణికంఠ మొదలగు 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వారి వారి విధులను సక్రమంగా వ్యవహరించారన్నారు. ఈకార్యక్రమం వల్ల విద్యార్థులు పాఠశాల పరిపాలన విధానాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారని, ఇది వారి జీవితంలో మరుపురాని రోజుగా నిలిచిపోతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు తెలిపారు. పాఠశాల పరిపాలన, బోధనలో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమానికి కో-ఆర్డినేటర్‌గా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కె.శ్రీధర్, న్యాయ నిర్ణేతలుగా ఎ.మనోహర్, టి. శాంతికిరణ్, వి.పరశురాములు, రాధా కృష్ణ కుమారి, డి.రవికుమార్, ఎ.వెంకన్న,రేఖ,రమేష్ బాబు, రాజ్యలక్ష్మి తదితరులు వ్యవహరించారు.

ఓయాసిస్‌లో.. టీచర్స్ పేరెంట్స్ డే వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



దేశాయిపేట రోడ్డులోని ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ లో శనివారం టీచర్స్, పేరెంట్స్ డే వేడుకలను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పరంజ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్ హాజరయ్యారు. ఈసందర్భంగా శశిధర్, ఒయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ పరంజ్యోతిలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను కన్న తల్లిదండ్రులను గౌరవించడం మంచి సంప్రదాయంగా భావించి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ట్రెజరర్ జన్ను అరుణ, డాక్టర్ నరేందర్ విజయ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యాధికారి, సిబ్బందికి మెమో జారీ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల వైద్య అధికారి, సిబ్బంది ఆస్పత్రిలో లేకపోవడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అనధికారికంగా గైర్హాజరైన మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్, డి.భిక్షపతితో పాటు సిబ్బంది శ్రీదేవి, రమాదేవి, కృష్ణకుమారి, శ్రీనివాస్‌లకు జిల్లా వైద్యాధికారి మెమో జారీ చేశారు.అనధికారింగా విధులకు గైర్హాజరైన గల కారణాలను రెండు రోజులలో వివరించాలని లేనిఎడల సీసీఏ నిబంధనల ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణాల్లో జాప్యంచేస్తే సహించేది లేదు

అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని, జాప్యం చేస్తే సహించేది లేదని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని నమిలిగొండ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని నిబంధనల మేరకు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని లబ్ది దారులుఎట్టి పరిస్థితుల్లోనూ ఫిబ్రవరి 28లోపు నిబంధనలకు లోబడి పూర్తిస్థాయిలో నిర్మించుకొని వాడకంలో ఉన్నట్లుగా తెలిపే లబ్దిదారుని ఫోటోతో పాటు బ్యాంకుఖాతా , ఆధార్‌కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు వివరాల జిరాక్స్ ప్రతులని సంబంధిత గ్రామపంచాయతీ అధికారులకు అందజేసి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే రూ.12వేల ప్రోత్సాహకాన్ని పొందాలని, ఒకవేళ నిర్మాణం పూర్తి చేసుకోలేని పక్షంలో ప్రోత్సాహకాన్ని కోల్పోతారన్నారు. సకాలంలో స్పందించకపోతే లబ్దిదారుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు వృధా అవుతాయని, భవిష్యత్తులో మరుగుదొడ్లు నిర్మించుకోలేని లబ్ది దారులకు మళ్ళీ నిధులు మంజూరీ కావని స్పష్టం చేశారు. ఎలాంటి అలసత్వం వహించకుండా పెండింగ్ మరుగుదొడ్ల నిర్మాణం, బిల్లులు పంచాయితీ కార్యదర్శులు వివరాలను ఈనెల 28లోపు జిల్లా కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛభారత మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ కరుణాకర్, అదనపు డీఆర్‌డీవో చంద్రశేఖర్, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో నర్సింహారావు, ఏపీవో ప్రేమయ్య, టీఏ సునీత, గ్రామ కార్యదర్శులు జేసుమణి, సునీల్, ఫీల్డ్ అసిస్టెంట్లు అమీనా, మాధురి, తదితరులు పాల్గొన్నారు.



అడ్వెంచర్ క్యాంప్ నిర్వహణ

నవతెలంగాణ-వరంగల్

నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా మై భారత్ ప్రోగ్రామ్ కింద వరంగల్ కోట, గుండు చెరువు పరిసర ప్రాంతంలో అడ్వెంచర్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్రం ఉపదర్శకుడు అన్వేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హనుమ కొండ జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ అడ్వెంచర్ క్యాంప్ ద్వారా శారీరక ధృఢత్వం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పని చేసే నైపుణ్యం, సహకార భావన, సమస్యల పరిష్కార సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, భయాలను అధిగమించడం వంటివి అభివృద్ధి చెందుతాయని, ముఖ్యంగా బాలికలు తమ సామర్థ్యాన్ని ఏరంగంలోనైనా ప్రదర్శించవచ్చని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ యువజన పురస్కార గ్రహీత మండల పరశురాములు (భారత ప్రభుత్వ పురస్కార విజేత) మాట్లాడుతూ అడ్వెంచర్ క్యాంప్ అనేది ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తూ, శారీరక, మానసిక, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుందని, ఇది వ్యక్తులను తమ పరిమితులను దాటి ముందుకు సాగేందుకు ప్రోత్సహించి, సహజ వాతావరణాన్ని మరింతగా అర్థం చేసుకునేలా చేస్తుందన్నారు. ఇది భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన మై భారత్ కార్యక్రమం ద్వారా యువతకు గొప్ప వేదికగా మారుతోందని, ఇంకా భారత ప్రభుత్వం అంతర్జాతీయ యువ మార్పిడి కార్యక్రమాలను ప్రారంభించాలని కోరుతున్నానని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్య క్రమంలో హనుమకొండ జిల్లా పర్యాటక అధికారి ఎం.శివాజీ, ప్రభుత్వ పింగ్లే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని, డాక్టర్ సువర్ణ, డాక్టర్ మమత, డాక్టర్ రత్నమాల, డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



మాజీ కారోబార్ కొమురయ్యకు నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ మాజీ కారోబార్ కారింగుల కొమురయ్య గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా బాధపడుతున్నాడు. ఈక్రమంలో ఆయన వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో గోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున, యూత్ అధ్యక్షులు కారింగుల రాము, లోకేష్‌లు పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అతడికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు

చెరువులో గల్లంతయిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని మాటేడు గ్రామం చెరువులో స్నానానికి వెళ్లి గల్లంతైన వ్యక్తి మృత దేహం శనివారం మధ్యాహ్నం లభ్యమైంది. ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన దూదిమెట్ల ఐలయ్య (48) అనే వ్యక్తి అదే గ్రామంలోని బాతుక వెంకన్న అంత్యక్రియల్లో శుక్రవారం పాల్గొని బంధువులతో కలిసి స్నానానికి చెరువులోకి దిగాడు. ఈత కొట్టే క్రమంలో చెరువు చివరి వరకు ఈదుతానని బంధువులతో ఛాలెంజ్ చేశాడు. ఆ క్రమంలోనే చెరువు మధ్యకి వెళ్ళాక అతని ఆచూకీ తెలియ రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది సహాయంతో గాలింపు చేపట్టారు. గజ ఈత గాళ్ల గాలింపుతో శనివారం మధ్యాహ్నం ఐలయ్య మృతదేహం లభ్యమయింది. మృతుడి భార్య నీరజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తొర్రూర్ ఆసుపత్రికి తరలించారు.